# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను సాధిస్తాం

**- రామావత్ రమేష్ నాయక్**



దేవరకొండ, ఆగస్టు 18(తీన్మార్ న్యూస్): సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ దేవరకొండ నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో దేవరకొండ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బహుజన్ సమాజ్ పార్టీ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు రామావత్ రమేష్ నాయక్ పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారం ఎట్లా ఉంటదో రూచిచూపించినటువంటి మహనీయుడు బహుజన వీరుడు సర్దార్ పాపన్న గౌడ్ తను చిన్ననాటి నుండే మహా మేధావి గౌడ సామాజిక వర్గంలో పుట్టి మనము ఎన్ని నాళ్ళు దోరల కింద బానిసవుగా ఉండాలని తన చిన్ననాడే తల్లితోని చెప్పిన పాపన్న తను పెద్ద అయ్యాక సైన్యాన్ని ఏర్పరచుకొని గోల్కొండ కోటను స్వాధీనం చేసుకుని సాటిలేని యుద్ధ నైపుణ్యాలతో శివాజీ మహారాజు వలె మొగలులను వణికించిన ధీరుడు కులవృత్తులను ఏకం చేసిన గొప్ప వ్యక్తి తెలంగాణ తొలిరాజు బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు మొగలాయి దౌర్జన్యాలను ఎదిరించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన రారాజు బహుజనుల హక్కుల కోసం పోరాడిన వీరుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి బాలు నాయక్, పట్టణ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇమ్రాన్, మండల అధ్యక్షులు గ్యార యాదగిరి, కోశాధికారి మాతంగి జాన్, హేమంత్, రవి నాయక్, దత్తు నాయక్, అనిల్, జెస్సిక, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సీడిపి నిధులతో బోర్ వెల్ డ్రిల్లింగ్



నారాయణ పేట జిల్లా ప్రతినిధి, ఆగష్టు 18(తీన్మార్ న్యూస్): నారాయణ పేట జిల్లా, మఖ్తల్ నియోజకవర్గం, మాగనూర్ మండలం, గురుగవ్ లింగంపల్లి గ్రామంలో శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి నిధులు రెండు లక్షలతో బోర్ వేయించారు.

గురుగావ్ లింగంపల్లి గ్రామ ప్రజల మంచినీటి సమస్యను తీర్చిన ఎమ్మెల్యే కి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెలే ప్రజాసేవ చేసుకుంటూ ఇలాగే ప్రజల మధ్యనే ఉండాలని గ్రామ ప్రజలంతా మనస్ఫూర్తిగా కోరుతున్నామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వెంకటయ్య, సింగల్ విండో చైర్మన్ వెంకట్ రెడ్డి, మాగనూర్ మండలం బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు ఎల్లారెడ్డి, గ్రామ సర్పంచ్ తనయుడు హనుమంతు, ఈశ్వర్ యాదవ్, అశోక్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకటయ్య, గ్రామ ప్రజలు, తదితరులు ఉన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న 373 వ జయంతి వేడుకలు



పెబ్బేరు, ఆగస్టు 18(తీన్మార్ న్యూస్): దళిత, బహుజనుల సంక్షేమం, రాజ్యాధికారం కోసం కృషి చేసిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న అని మాజీ సర్పంచ్ అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గౌడ సంఘం మండల అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న 373వ జయంతి వేడుకలు నిర్వహించారు. నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించి దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాడిన మహనీయుడు పాపన్నను స్మరించుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్ పార్వతి మహేందర్ గౌడ్, పట్టణ సమైక్య అధ్యక్షురాలు జ్యోతి, అనుష, ఎస్.సురేందర్ గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, బసవరాజ్ గౌడ్, మోహన్ గౌడ్, రంగస్వామి గౌడ్, సర్వయ్య గౌడ్, గుండ్రాతి నరసింహ గౌడ్, వెంకటయ్య గౌడ్, రాజు గౌడ్, గుండ్రాతి ప్రవీణ్ గౌడ్, గుండ్రాతి రాకేష్ గౌడ్, జనార్ధన్ గౌడ్, ఆర్టిసి వెంకటయ్య గౌడ్, గుండ్రాతి నిరంజన్ గౌడ్, అక్కి మణిదీప్ గౌడ్, శ్రీధర్ గౌడ్, కిట్టు గౌడ్, గుండ్రాతి నిఖిల్ గౌడ్, అరవింద్ గౌడ్, నాగరాజు గౌడ్, నర్సగౌడ్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠదామానికి విరాళం అందించిన ఎమ్మెల్యే కందాళ





కూసుమంచి, ఆగస్ట్ 18(తీన్మార్ న్యూస్): కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్సి కాలనీలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పర్యటించారు. తమ కాలనీకి వస్తున్న ఎమ్మెల్యే కందాలకు దళిత మహిళలు కుంకుమ తిలకం దిద్ది స్వాగతం పలికారు. అయన రాకా పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ పూలు చల్లి అభిమానం చాటుకున్నారు. ఈ దళిత కాలనీలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. సందర్బంగా దళితులకు శ్మశాన వాటికలేక ఇబ్బంది పెడుతున్న విషయం స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే స్పందించి శ్మశానవాటికకు అవసరమైన స్థలానికి 8 లక్షల రూపాయలు విరాళంగా అందజేశారు. కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కందాళకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపీపీ శ్రీనివాస్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, ప్రధాన కార్యదర్శి ఎండీ ఆసిఫ్ పాషా, గ్రామశాఖ అధ్యక్షుడు కొక్కిరేణి సీతారాములు, నలగాటి నాగయ్య, అర్వపల్లి ఉపేందర్, చాట్ల పరశురామ్, నలగాటి వీరయ్య, నలగాటి రామనాధం, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి భద్రత సిబ్బందిని తగ్గింపు అప్రజాస్వామికం

**- వెంటనే భద్రత సిబ్బందిని నియమించాలని డిమాండ్**

**- వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.రాజేంద్ర ప్రసాద్ యాదవ్**



పెబ్బేరు, ఆగస్టు 18(తీన్మార్ న్యూస్): రేవంత్ రెడ్డి ప్రజాధరణ చూడలేక స్వయాన రాష్ట్ర ప్రభుత్వం వారి భద్రత సిబ్బందిని తొలగించడం ప్రజలందరూ గమనిస్తున్నారని, రేవంత్ రెడ్డి భద్రత సిబ్బందిని తగ్గింపు అప్రజాస్వామికమని వెంటనే భద్రత సిబ్బందిని నియమించాలని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.రాజేంద్ర ప్రసాద్ యాదవ్ డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షులు భారతదేశంలో పెద్ద పార్లమెంట్ నియోజవర్గమైన మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు రేవంత్ రెడ్డి పై కక్షపూరితంగా రాష్ట్ర ప్రభుత్వం వారి భద్రత సిబ్బందిని తొలగించడానికి వారు తీవ్రంగా ఖండించారు. ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రజాధరణ చూడలేక స్వయాన రాష్ట్ర ప్రభుత్వం వారి భద్రత సిబ్బందిని తొలగించడం ప్రజలందరూ గమనిస్తున్నారని రేవంత్ రెడ్డి కి ఏదైనా జరిగితే అది రాష్ట్ర కాంగ్రెస్ కుటుంబానికి అంతట వర్తిస్తుందని తదుపరి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను బారాస ప్రభుత్వం తట్టుకోలేదని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి గతంలో మాట్లాడుతూ సామాన్య ప్రజలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ప్రత్యేకంగా వ్యక్తిగతంగా ఇబ్బంది పెడుతున్న పోలీసులను మేము గుర్తుపెట్టుకుంటామని మాట్లాడిన తరుణంలో రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరించి పోలీస్ డిపార్ట్మెంట్ ను కాంగ్రెస్ పార్టీ అవమానించిందని కొంతమంది రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరించిన విషయాన్ని పోలీస్ వ్యవస్థ కూడా గమనించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. పోలీస్ వ్యవస్థపై కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ నమ్మకం ఉందని కొంతమంది వల్ల కాంగ్రెస్ పార్టీకి ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. వారికి వెంటనే సెంట్రల్ సెక్యూరిటీ లేదా స్టేట్ సెక్యూరిటీ 4o4 భద్రత సిబ్బందిని వెంటనే నియమించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్వతాలు, పెబ్బేరు మండల అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, శ్రీరంగాపురం మండల అధ్యక్షులు రాములు యాదవ్, రేవల్లి మండల అధ్యక్షులు పర్వతాలు, పెద్దమందడి మండల అధ్యక్షుడు పెంటన్న, ఖిల్లా గణపురం మండల అధ్యక్షులు విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మూడవ సారి ముఖ్యమంత్రి గా కేసీఆర్ గెలవడం ఖాయం




మక్తల్, ఆగస్టు 18(తీన్మార్ న్యూస్): ముచ్చటగా మూడవసారి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ గెలవడం ఖాయమాని బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి రుద్రసముద్రం రామలింగం అన్నారు. ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో రేపు జరగబోయే ఎన్నికలలో మూడోసారి తెలంగాణా రాష్ట్ర ప్రజలు మళ్ళీ ముఖ్యమంత్రిగా కేసీఅర్ కు పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు అందిస్తున్న సంక్షేమ పథకాలే కేసీఆర్ గెలుపుకు నాందిగా నిలుస్తుందని అన్నారు. రైతు రుణమాఫీ రైతుబంధు రైతు బీమా కేసీఆర్ కిట్టు బీసీ బందు మైనార్టీ బంద్ గృహలక్ష్మి ఆసరా పథకాలే కేసిఆర్ ని గెలిపిస్తాయని దిమ వ్యక్తం చేశారు. మక్తల్ నియోజకవర్గంలో మరోసారి చిట్టెం రామ్మోహన్ రెడ్డి కీ పట్టం కట్టడానికి నియోజకవర్గ ప్రజలు రెడీగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా కన్వీనర్ ఈశ్వర్ యాదవ్, ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ నేతాజీ రెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**





వనపర్తి జిల్లా ప్రతినిధి, ఆగష్టు 18(తీన్మార్ న్యూస్): బహుజనుల హక్కులకై పోరాడిన మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సర్వాయి పాపన్న 373వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆ రోజుల్లో ఉన్న పరిస్థితులను ఎదుర్కొని బహుజనులకు జరిగిన అన్యాయాన్ని ఎదిరించి న్యాయం చేశారన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం సర్వాయి పాపన్న ఆశయాలను ఆచరణలో పెడుతూ బహుజనులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు బహుజనులు చేరడానికి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించి సర్వాయి పాపన్న ఆశయాలను సాధించడానికి తమవంతు సహకారం అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ యస్. తిరుపతి రావు, జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, జిల్లా అధికారులు సైతం సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సాయం

**- అందజేసిన వనపర్తి నియోజకవర్గ నాయకులు మేఘారెడ్డి**



పెబ్బేరు, ఆగస్టు 18(తీన్మార్ న్యూస్): ఆర్థిక ఇబ్బందులతో అనారోగ్యంతో బాధ పడుతున్న కుటుంబాలకి ఆర్థిక సాయం అందజేసి కాంగ్రెస్ పార్టీ వనపర్తి నియోజకవర్గ నాయకులు మేఘారెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామానికి చెందిన రాజమోని ఎర్రన్న, గంధం పెద్ద నాగన్న, గంధం కురుమన్న అనారోగ్యంతో కొద్దిరోజులుగా ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతున్నారు. ఇట్టి విషయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు వనపర్తి నియోజకవర్గ నాయకులు మేఘారెడ్డి దృష్టికి తీసుకుపోగా శుక్రవారం వారి వైద్య ఖర్చులు నిమిత్తం 5వేల చొప్పున 15వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. వ్యాధితో బాధ పడుతున్న వారు వెంటనే కోలుకోవాలని వారు దేవుడ్ని ప్రార్థించారు. కార్యక్రమంలో మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు గంధం బాలచందర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంధం రాముడు, ప్రధాన కార్యదర్శి కండక్టర్ రామకృష్ణ యాదవ్, పెబ్బేరు మండలం ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు మెకానిక్ పరమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్యాంసుందర్ గౌడ్, పుల్లురు జైపాల్ రెడ్డి, సోమ గౌడ్, మంగలి భాస్కర్, పల్లేమోని మహేష్, పెద్ద మన్యం, రాఘవేంద్ర గౌడ్, ప్రకాశ్ గౌడ్, గంధం శేకర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజన చక్రవర్తి శ్రీ సర్వాయి పాపన్న గౌడ్

**- బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఘనపురం కృష్ణ**



పెబ్బేరు, ఆగస్టు 18(తీన్మార్ న్యూస్): బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి ఘనంగా నిర్వహించారు. పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో

ముందుగా ఆ మహానీయుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఘనపురం కృష్ణ మాట్లాడుతూ మూడు వందల ఏళ్ల క్రితమే మొఘల్ సామ్రాజ్యాన్ని భూస్థాపితం చేసి బహుజన వర్గాల అభ్యున్నతి కోసం వీరోచిత పోరాటం చేసిన గొప్ప ధీరుడు బహుజన చక్రవర్తి శ్రీ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. దోపిడిదారులను అంతమొందించి దొరల పెత్తందారుల ఆధిపత్యాలకు చరమగీతం పాడిన మహాత్ముడు సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు.

కొన్ని వందల సంవత్సరాల క్రితమే గోల్కొండను ఏలిన బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఆయన ఉద్యమ జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.

ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాంబాబు, మండల మహిళా అధ్యక్షురాలు బండారి సుజాత, మండల ఉపాధ్యక్షుడు గూడెం విజయ్ కుమార్, పట్టణ అధ్యక్షులు జాంపల్లి రాముడు, మండల కోశాధికారి గంధం రాంచందర్, ఎర్రం భరత్, గుడిసె వేణు,జాంపల్లి మనోహర్, తిమ్మన్న గారి అశోక్, కంచిరావుపల్లి తండా భాస్కర్ నాయక్, మాలపల్లి శేఖర్, గుమ్మడం కోమ్ము శ్రీనాథ్, ప్రశాంత్, తిప్పాయిపల్లి కార్తీక్, నరసింహ్మా, సోషల్ మీడియా అసెంబ్లీ కో-కన్వీనర్ గంధం అరుణ్ కుమార్, పెబ్బేర్ సోషల్ మీడియా కో కన్వీనర్ గుడిసె సాయికుమార్, లోకేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# చెన్నని రవి కుటుంబానికి ఆర్థిక సహాయం

**- మానవత దృక్పథంతో స్పందించిన వాట్సాప్ గ్రూపు సభ్యులు**



రామన్నపేట, ఆగష్టు 18(తీన్మార్ న్యూస్): మండలంలోని కక్కిరేణి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు చెన్నని రవి అనారోగ్యంతో గత నెల క్రితం మృతి చెందాడు. తనకు ముగ్గురు ఆడపిల్లలు

ఉన్నారన్న విషయం తెలుసుకున్న మద్దెగల్ల నరసింహ (రిపోర్టర్) వారి కుటుంబానికి ఎలాగైనా సహకారం అందించి మేమున్నామన్న బరోసా కల్పించాలనే ఉద్దేశంతో వాట్సాప్ గ్రూపులు అంబేద్కర్ వారియర్స్, ప్రజావాణి గ్రంథాలయం, రంగమ్మ గూడెం ,ఇండియన్ గ్రూప్ మరి ఇతర గ్రూపులలో ఫార్వర్డ్ చేయగా తమకు తోచిన ఆర్థిక సహాయం అందించుటకు ముందుకు వచ్చి దాతల సహకారంతో 37,600/- రూపాయలు సమకూరినవి.

శుక్రవారం చెన్నని రవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం రవి భార్య కవిత కు రూ.37,600/-లను అందజేశారు.

ఈ సందర్భంగా రామన్నపేట వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ మాట్లాడుతూ వివిధ వాట్సాప్ గ్రూప్ లో ఉన్న దాతలు ముందుకు వచ్చి పేద కుటుంబాన్ని ఆదుకోవడం అభినందనీయమని ,

అతని ముగ్గురు ఆడ పిల్లలు కావడంతో వారి కుటుంబ భారం అధికమవుతుందని రవి కుటుంబానికి ప్రతి ఒక్కరు పెద్ద మనసుతో సహాయ సహకారాలు అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో వారి కుటుంబాన్ని అదుకొనుటకు దాతలు ముందుకు రావాలని కోరారు. వారి పిల్లల చదువుల నిమిత్తం ఏదైనా అవసరం ఉన్న అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యుల సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో

అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కో కన్వీనర్ సుక్క శ్రవణ్ కుమార్, కమిటీ సభ్యులు కక్కిరేణి విజయ్ కుమార్, ఏలూరి రవి, మేడి సంతోష్ కుమార్, సామాజిక కార్యకర్త వేముల సైదులు, గ్రామ యువకులు కన్నెబోయిన వెంకటేశ్వర్లు, వెంకన్న, నరేష్, బోడ సైదులు, దుబాసి వెంకన్న, నల్ల పాపయ్య, ఈదులకంటి శివకుమార్, మునోజు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## విద్యుత్ భారాలు-కేంద్ర ప్రభుత్వ విధానాలు

విద్యుత్ రంగంలో 1990 దశకంలో ప్రారంభించిన సంస్కరణలు అనేక మార్పులు, చేర్పులకు గురౌతూ వస్తున్నాయి. ఆ సంస్కరణలకు ప్రేరేపించినవారు వాటికి మద్దతు ఇస్తున్నారు. ప్రజలపై విద్యుత్ చార్జీల భారాలు వివిధ రూపాలలో పెరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వరంగ విద్యుత్ సంస్థలు ముఖ్యంగా విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) నష్టాలపాలవుతున్నాయి. విద్యుత్ రంగంలోకి ప్రైవేటు పెట్టుబడిదారులు పెద్దఎత్తున చొరబడటానికి, క్రమేణా విద్యుత్ రంగ ప్రైవేటీకరణకు ఈ విధానాలు దారితీస్తున్నాయి. ఇందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు ప్రధాన కారణం. ప్రభుత్వరంగ విద్యుత్ సంస్థల నిర్వహణలో లోపాలు, లోటుపాట్లు కొంతవరకు కారణమౌతున్నాయి. విద్యుత్ రంగ వ్యవహారాలను నియంత్రించేందుకు ఉద్దేశించిన నియంత్రణ కమిషన్లు, ట్రిబ్యునళ్లు వాటికి ఉన్న పరిమితులు, బలహీనతల రీత్యా ప్రభుత్వాల విధానాల పరిధికి లోబడి నియంత్రణ ప్రక్రియను చేపడుతున్న రీత్యా వినియోగదారుల విశాల ప్రయోజనాలను పరిరక్షించటంలో వాటి పాత్ర అతి పరిమితంగా ఉంది. చాలావరకు వాటి పాత్ర ప్రభుత్వాల నిర్ణయాలకనుగుణంగా తీసుకుంటున్న చర్యల క్రమబద్ధీకరణగా మారింది. రాజ్యంలోని అధికార అంగాలన్నీ పాలక వర్గాల ప్రయోజనాల కోసమే పనిచేస్తాయన్న లెనిన్ ఉద్ఘాటన లోని అనుభవసారం, వాస్తవికత ప్రతినిత్యం విద్యుత్ రంగంతో సహా వివిధ రంగాలలో ప్రస్ఫుటమౌతున్నది. అధికారంలోఉన్న వారికితోడు నయా–ఉదారవాద విధానాలకు, కార్పొరేట్ రంగ ప్రయోజనాలకు మద్దతుదార్లుగా వ్యవహరిస్తున్న మేధావులు, నిపుణులు, పాలకవర్గ మీడియా నిజాయితీ లేకుండా విశాల ప్రజాప్రయోజనాన్ని పట్టించుకోకుండా చేస్తున్న ఏకపక్ష ప్రచారం ప్రజలను మభ్యపెట్టడానికి దారితీస్తున్నది. విద్యుత్ చార్జీలను పెంచక తప్పదని, సామాన్య ప్రజానీకానికి ఇస్తున్న కొద్దిపాటి సబ్సిడీలను వ్యతిరేకిస్తూ అవే సమస్యలకు కారణమన్న రీతిలో ఊదరగొట్టుడు ప్రచారం చేసేవారు అలాంటి పరిస్థితికి దారితీస్తున్న ప్రభుత్వాల విధానాలను, చట్టాలను, నిర్ణయాలను, ఆచరణను ప్రశ్నించరు. వాటికి ప్రజానుకూల ప్రత్యామ్నాయాలను సూచించే ప్రయత్నం చేయరు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న, రాష్ట్రాలపై రుద్దుతున్న విధానాల సారాంశం కాకులను కొట్టి గద్దలకు వేయటమే. ప్రజలపై విపరీత భారాలను మోపుతూ, కార్పొరేట్ సంస్థల పబ్బం గడపటం తమ పబ్బం గడుపుకోవటం పాలకవర్గ నేతలకు నిత్యకృత్యంగా మారింది. ఫెడరల్ వ్యవస్థ స్ఫూర్తిని హరిస్తూ, రాష్ట్రాల హక్కులను, అధికారాలను కబళిస్తూ, మోడీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్నది.కేంద్ర ప్రభుత్వ విద్యుత్ విధానాలు, చట్టాలు, ఆదేశాల ప్రకారం ప్రైవేటు విద్యుత్ ప్రాజెక్టులకు అనుమతులనిచ్చి, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను (పిపిఎ) చేసుకొంటున్న తీరు, అధిక పెట్టుబడి వ్యయం మోసాలు, లోపభూయిష్ట నిబంధనలు వినియోగదారులపై నివారించదగిన వేల కోట్ల రూపాయల భారాలను దీర్ఘకాలికంగా మోపటానికి దారితీస్తాయి. దేశంలోను, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, ఆ తరువాత ఉభయ తెలుగు రాష్ట్రాల్లోను ఈ చేదు అనుభవాల పరంపర కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వాలు మారుతున్నా ఈ నష్టదాయక విధానాలు కొనసాగుతూనే ఉన్నాయి. నియంత్రణ కమిషన్ల రెగ్యులేషన్లు, ఉత్తర్వులు కూడా అనేక సందర్భాలలో అందుకు వీలు కల్పించేవిగా ఉన్నాయి. పార్టీలు వేరైనా, కొనసాగుతున్న ఈ ధోరణి పాలక వర్గాల వర్గస్వభావం కొంత హెచ్చుతగ్గులతో ఒకటేనని నిర్ధారిస్తున్నది. ఆ పార్టీలు పరస్పరం తీవ్ర విమర్శలు, నిందారోపణలు చేసుకుంటున్నా, ప్రజానుకూల ప్రత్యామ్నాయాలు సూచించవు. డిస్కంలు వినియోగదారులకు విద్యుత్ సరఫరా చేసేందుకు అయ్యే మొత్తం ఖర్చులో దాదాపు 75 నుంచి 80 శాతం వరకు విద్యుత్ కొనుగోలు వ్యయమే. ఈ వ్యయం పెరుగుదలకు కేంద్ర ప్రభుత్వ విధానాలు ప్రధానంగా కారణమౌతున్నాయి. విద్యుత్ ఉత్పత్తికి వినియోగించే ఇంధనాలకయ్యే వ్యయం గణనీయంగా ఉంటుంది. ఈ వ్యయం పెరుగుదలని బట్టి అస్థిర చార్జీలు ఎప్పటికప్పుడు పెరుగుతున్నాయి. బొగ్గు, సహజ వాయువు వంటి ఇంధనాల ధరలను వాటి ఉత్పత్తి వ్యయం, న్యాయమైన లాభం ఆధారంగా నిర్ణయించాలి. కానీ, కేంద్ర నిర్హేతుక విధానాల వల్ల వాటి ధరలు చాలా అధికంగా ఉంటున్నాయి. ఈ ఇంధనాలను ఉత్పత్తి చేసి, విక్రయిస్తున్న సంస్థలకు వస్తున్న అధిక లాభాలు, ప్రభుత్వ రంగ సంస్థలు కేంద్రానికి చెల్లిస్తున్న డివిడెండ్ల భారీ మొత్తాలు దీనిని నిర్ధారిస్తున్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పిన నాలుగు గ్యాస్ ఆధారిత ప్రైవేట్ విద్యుత్ ప్రాజెక్టులకు రిలయన్స్ సంస్థ కెజి బేసిన్ నుండి సహజ వాయువు సరఫరా నిలిపివేసింది. దీనితో అవి 2013 మార్చి నుంచి మూతబడ్డాయి. విద్యుత్ ఉత్పత్తి చేయకపోయినా డిస్కంలు ఈ ప్రాజెక్టులకు స్థిర చార్జీలను చెల్లించాలన్న వివాదాలు అనేక సంవత్సరాలుగా కొనసాగుతూ చివరకు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి. ఈ ప్రాజెక్టులలో ఉభయ తెలుగు రాష్ట్రాల డిస్కంలకు పిపిఎల ప్రకారం వాటాలున్నాయి. రిలయన్స్ సంస్థ కేజి బేసిన్‌లో సహజవాయువు ఉత్పత్తిని ప్రారంభించినా, కేంద్రం చేసిన కేటాయింపుల మేరకు ఈ ప్రాజెక్టులకు దానిని సరఫరా చేయాలని రిలయన్స్‌ను ఆదేశించకుండా స్వేచ్ఛా మార్కెట్‌లో వేలం ద్వారా విక్రయించుకునేందుకు మోడీ ప్రభుత్వం రిలయన్స్ సంస్థకు వీలు కల్పించింది. అనగా చట్టబద్ధమైన నల్లబజారు వ్యాపారానికి, విపరీత లాభార్జనకు వీలు కల్పించింది. ఆ పద్ధతిలో సహజ వాయువును కొని విద్యుత్ ఉత్పత్తి చేస్తే, విద్యుత్ కొనుగోలుకు విపరీతమైన ధరలను చెల్లించాల్సి వస్తుంది. జివికె నుంచి ఆంధ్రప్రదేశ్ డిస్కంలు కొనుగోలు చేసిన గ్యాస్ ఆధారిత విద్యుత్ యూనిట్ పరిస్థితి కూడా గ్యాస్ ధర విపరీతంగా పెరగడంతో ఉత్పత్తి చేయలేక అలాగే ఉంది. కెజి బేసిన్‌లో ప్రభుత్వ రంగ సంస్థ ఒఎన్‌జిసి గ్యాస్ ఉత్పత్తి పెంచడానికి కేంద్రం అనుమతించడంలేదు. మరోవైపున ఒఎన్‌జిసి బావుల నుండి రిలయన్స్ దాదాపు రూ.30,000 కోట్ల విలువైన గ్యాస్‌ను అక్రమంగా తీసుకున్నట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హైడ్రోకార్బన్స్ (డిజిహెచ్) నిర్ధారించింది.బొగ్గు ఆధారిత థర్మల్ విద్యుత్ వ్యయం విపరీతంగా పెరగడానికి కేంద్రం విధిస్తున్న రకరకాల పన్నులు మరో కారణం. బొగ్గు మూలధరపై రాయల్టీ 14 శాతం, జిఎస్‌టి 5 శాతం, గ్రీన్ ఎనర్జీ సెస్ టన్నుకు రూ.400,

# విద్యా రాజధానిగా వనపర్తి

- భవిష్యత్ లో ఎవరూ ఊహించని కళాశాలలను వనపర్తిలో ఏర్పాటు చేయిస్తాం
- ఒక్క తెలంగాణ రాష్ట్రంలో 56.40 లక్షల ఎకరాలలో వరి సాగు
- తెలంగాణ వాసులకే కాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఉపాధినిచ్చే ప్రాంతంగా ఎదిగింది
- ప్రముఖ కవి వనపట్ల సుబ్బయ్య రచించిన బహుజన బావుట పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి
- వనపర్తి లక్ష్మీ గార్డెన్ లో భారీఎత్తున, నిర్వహించినహోవిద్యార్థి ఆత్మీయ సమ్మేళనం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి







వనపర్తి జిల్లా ప్రతినిధి, ఆగష్టు 18 (తీన్మార్ న్యూస్): భవిష్యత్ లోహోవిద్యా రాజధానిగా వనపర్తి హైదరాబాద్ తర్వాత అన్ని విద్యాలయాల ఏర్పాటుకు కృషిచేస్తున్నాను. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో మెడికల్, నర్సింగ్, ఇంజనీరింగ్, మత్స్య, వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలలనుహోఏర్పాటు చేసుకున్నాం. తెలంగాణ ఏర్పాటుకు ముందు తెలంగాణలో ఉన్న మెడికల్ కళాశాలలు కేవలం అయిదు అందులో మూడు హైదరాబాద్ రాష్ట్రంలో ఏర్పాటు చేసినవి, ఉమ్మడి రాష్ట్రంలో ఏర్పాటు చేసినవిహోకేవలం రెండు మాత్రమే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇప్పుడు జిల్లాకో మెడికల్ కళాశాల ఏర్పాటు చేసుకున్నాం.

తెలంగాణ ఏర్పడిన తర్వాత కొత్తగా ఆరు లక్షల పైచిలుకు ఐటీ ఉద్యోగాలు ప్రత్యక్షంగా వచ్చాయి. తెలంగాణలోని పారదర్శకహో పారిశ్రామిక విధానం మూలంగానే ఇది సాధ్యం అయింది. భవిష్యత్ లో ఎవరూహోఊహించని కళాశాలలను వనపర్తిలో ఏర్పాటుచేయిస్తాం. పేద విద్యార్థులకు అవసరమైన ప్రతి కోర్సు వనపర్తిలో ఏర్పాటు చేయించాలన్న పట్టుదలతో పనిచేస్తున్నాను, అమెరికా అధ్యక్షులుగా ఎన్నికయిన వారు అత్యధికులుహోహార్వర్డ్ యూనివర్శిటీలో చదువుకున్నవారే, ఒకప్పుడు చదువుకోవడానికి ఎలాంటి వసతులు ఉండేవి కావు, తెలంగాణలో ప్రభుత్వం అందిస్తున్న సహకారంతోహోవిద్యార్థులు, యువత ఉన్నత చదువులు చదువుకునిహోఉన్నత స్థానాలలోహోనిలబడాలి. ఎంచుకునే లక్ష్యం గొప్పగా ఉండాలి. దానికి అనుగుణంగా పట్టుదలగా పనిచేస్తూ ముందుకుపోవాలి. సాధించాల్సిన దానికి పేదరికం అడ్డుకాదు దానికి అంబేద్కర్ మహాశయుడేహోనిదర్శనం పట్టుదల ఉంటే కానిది లేదు, తెలంగాణ తెచ్చుకున్నది యువత, విద్యార్థుల కోసమే, ఒకప్పుడు ప్రతి నెలా సర్కారుహోఇచ్చే కంట్రోలుహోబియ్యం కోసం ఎదురుచూసిన దుస్థితి, ఇక్కడ ఉన్న భూములకుహోనీళ్లివ్వకుండాహోఎండబెట్టి ఎక్కడో పండిన బియ్యాన్ని తీసుకొచ్చి ఇక్కడ ఇచ్చేది, వాటినేహోమహాప్రసాదం అనుకుని కంట్రోలు బియ్యం తిని బతికాం, ఇప్పుడు తెలంగాణ వచ్చిన పదేళ్లకు ఇలా పేజీ తిరగేస్తే గత యాసంగి సీజన్ లో దేశమంతా 94 లక్షల ఎకరాలలో వరి సాగయింది. ఒక్క తెలంగాణహో రాష్ట్రంలో 56.40 లక్షల ఎకరాలలో వరి సాగు చేశారు. ప్రస్తుతం తెలంగాణలో ఏటా 2.70 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతున్నాయి, ప్రభుత్వం రైతుబంధు కింద పెట్టుబడి ఇచ్చి, ఉచిత కరంటు ఇచ్చి, సాగునీళ్లు ఇచ్చి, పండిన పంట కొనడం, రైతుల శ్రమమూలంగా తెలంగాణ ఈ స్థాయికి చేరుకున్నది.

పంటలు పండడం మూలంగా ఒక రైతు మాత్రమే బాగుపడడు రైతుకూలీలు, వ్యవసాయ అనుబంధ రంగాల మీద ఆధారపడి బతికే అన్నిరంగాలహోవారు బాగుపడతారు. పొట్టచేతబట్టుకుని బతుకుదెరువు కోసం ఎక్కడికో వెళ్లాల్సిన పరిస్థితి లేదు ఎవరికి చేతనయినంత పని వారు చేసుకునిహోహాయిగా జీవనంహోవెళ్లదీయవచ్చు వ్యవసాయరంగం బలోపేతం చేయడం మూలంగా ఆ రంగంలో ఉపయోగించే ఎరువులు, యంత్రాలు, ఇంధన పరిశ్రమలు,హోఅక్కడ పండే పంటలు, ఆ పంటల కోసం ఏర్పాటు చేసే ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు వంటి వాటి ద్వారా లక్షల మందికి ఉపాధి కలుగుతుంది. తెలంగాణలో కూలీలు దొరక్క దేశంలోనిహో14 రాష్ట్రాల నుండి కూలీలు వచ్చి వ్యవసాయ, పారిశ్రామిక మరియు ఇతరహోరంగాలలో పనిచేస్తున్నారు. తెలంగాణ ఇప్పుడు తెలంగాణ వాసులకే కాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాలకుహోఉపాధినిచ్చే ప్రాంతంగా ఎదిగింది.

వనపర్తి లక్ష్మీ గార్డెన్ లో భారీఎత్తున, నిర్వహించిన విద్యార్థి ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, హాజరైనహోరాష్ట్ర టూరిజం డెవలప్ మెంట్హోకార్పోరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, ప్రముఖ కవి కోయి కోటేశ్వర్ రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,

మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, మార్కెట్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటిహోశ్రీధర్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్, గొర్రెల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త వంగూరి ప్రమోద్ రెడ్డి, సీనియర్ సమన్వయకర్త రాములు యాదవ్,హోబీఆర్ఎస్ విద్యార్థి నేత మారెడ్డి నరేష్ రెడ్డి, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి భాగ్యరాజ్, జిల్లా కోఆర్డినేటర్ హేమంత్ ముదిరాజ్, విద్యార్థి నేతలు శ్రవణ్ కుమార్, గిరి, గంగప్రసాద్, గంధం ప్రశాంత్ తదితరులు, విద్యార్థి సమ్మేళనంలో భాగంగా విద్యార్థులకు పలు జనరల్ నాలెడ్జ ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టి నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రముఖ కవి వనపట్ల సుబ్బయ్య రచించిన బహుజన బావుటా పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి కార్యక్రమంలో తెలంగాణ అమరవీరుల స్థూపానికి, బహుజన హక్కుల కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి సందర్భంగా చిత్ర పటానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి. నివాళులు అర్పించారు.



# ఘనంగా సర్దార్ పాపన్న జయంతి వేడుకలు

- బిఎస్పి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ










నకిరేకల్, ఆగష్టు 18(తీన్మార్ న్యూస్):పట్టణ కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ బిఎస్పి ఆధ్వర్యంలో సర్దార్ పాపన్న గౌడ్ 373 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా నకిరేకల్ పట్టణ కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ మూడు వందల ఏళ్ల క్రితమే మొఘల్ సామ్రాజ్యాన్ని భూస్థాపితం చేసి బహుజన వర్గాల అభ్యున్నతి కోసం వీరోచిత పోరాటం చేసిన గొప్ప ధీరుడు బహుజన చక్రవర్తి శ్రీ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. దోపిడిదారులను అంతమొందించి దొరల పెత్తందారుల ఆధిపత్యాలకు చరమగీతం పాడిన మహాత్ముడు సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. కొన్ని వందల సంవత్సరాల క్రితమే గోల్కొండను ఏలిన బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఆయన ఉద్యమ జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని అన్నారు. అన్ని కులాల వారిని కలుపుకుని గోల్కొండ కోటను ఆక్రమించిన వ్యక్తి సర్వాయి పాపన్న అని అన్నారు. సర్వాయి పాపన్న ఇచ్చిన ధైర్యం స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్లాలని తెలిపారు. బిఎస్పి పార్టీ అన్ని వర్గాలను కలుపుకును ముందుకు వెళ్తుందని అందరికి ప్రాధాన్యత కల్పిస్తుందని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన బీసీ బందు వాళ్ల కార్యకర్తలకు మాత్రమే ఇస్తున్నారు. ఇతర పార్టీల వాళ్ళు బీసీ లు కాదా అని ప్రశ్నించారు. మీరు చేస్తున్నది ఓటు బ్యాంక్ రాజకీయాలు అని ఎద్దేవా చేశారు. ఎంత మందికి బీసీ బంధు ఇచ్చారో బహిరంగ చర్చకు సిద్ధమా అని అన్నారు. బీసీ మిత్రులారా ఇప్పటికైనా తెలుసుకోండి బీసీల కోసం కొట్లాడే ఏకైక పార్టీ బీఎస్పీ పార్టీ అని అన్నారు. జనాభా ప్రాతపదికన సీట్లు కేటాయించే ఏకైక పార్టీ బిఎస్పి అని అన్నారు. ఇప్పటికైనా మనం బిఎస్ పార్టీలకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నియోజకవర్గ మహిళా కన్వీనర్ మర్రి శోభ, నార్కట్ పల్లి మండల అధ్యక్షులు చెరుకుపల్లి శాంతి కుమార్, కట్టాంగూర్ మండల అధ్యక్షులు మేడి శ్రీను, చిట్యాల మండల అధ్యక్షులు గ్యార శేఖర్, కేతాపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, రామన్నపేట మండల ఉపాధక్షులు గుని రాజు, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నర్సింహా, నార్కట్ పల్లి మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, దొరపల్లి ప్రశాంత్, చెడిపల్లి అనిల్, నక్కల పవన్ వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ పాపన్న నేటితరానికి ఆదర్శం

- పాపన్న కృషి చరిత్రలో నిలిచిపోతుంది
- మొఘులు ఆధిపత్యాన్ని ఎదిరించిన వీరుడు
- పన్నుల వ్యవస్థ లేని గొప్ప పరిపాలన
- ఘనంగా సర్దార్ పాపన్న గౌడు జయంతి
- మాజీ మార్కెట్ చైర్మన్ వెంకట్ నారాయణ
- గౌడ్ సంఘం నాయకులు మహదేవన్ గౌడ్




దేవరకద్ర ప్రతినిధి, ఆగస్టు 18(తీన్మార్ న్యూస్): మొఘల్ పాలకుల అరాచకాలను ఎదురించి, తానే సొంతంగా రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్న సర్దార్ సర్వాయి పాపన్న సాహసం నేటితరానికి ఆదర్శమని మాజీ మార్కెట్ చైర్మన్ వెంకట్ నారాయణ, గౌడ్ సంఘం నాయకులు మహదేవన్ గౌడ్ అన్నారు. శుక్రవారంనాడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడు జయంతిని మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్నగౌడును ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. రాచరికపు వ్యవస్థ నీడలో జమీందార్లు, జాగీర్దాల అరాచకాలను సహించలేక కడుపుమండి కత్తి పట్టిన వీరుడతను. దళిత,బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. మొఘలుల ఆధిపత్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటపై జెండా ఎగురవేశాడని,అతడే బహుజన వీరుడు సర్వాయి పాపన్న తెలిపారు. తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారని, సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. కుల, మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పాపన్నగౌడ్ పోరాడడం గొప్ప విషయమన్నారు. విశ్వకీర్తిని పొందిన పాపన్న గొప్పతనాన్ని స్మరించుకునేందుకు ప్రతి ఏటా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. నాటి దౌర్జన్యాలను ఎండగడుతూ వేలాది మంది సైన్యాన్ని సమీకరించుకుని పన్నుల వ్యవస్థ లేని గొప్ప పరిపాలనను అందించారని పేర్కొన్నారు. గోల్కొండ కోటను సైతం జయించి, జనరంజకంగా పాలించడం సర్వాయి పాపన్న ధైర్య సాహసాలను చాటుతోందన్నారు. సర్వాయి పాపన్నగౌడ్ మార్గదర్శకత్వం ఎంతో అనుసరణీయమని,

ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా సామాన్యులకు ఫలాలు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో అందరూ సమానులేననే భావన పెంపొందేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ వెంకట్ నారాయణ, రైతుబంధు జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఎంపిటిసి కురుమన్న, రాములు గౌడ్, నరసింహ గౌడ్, రంగన్న మేస్త్రి, శీను గౌడ్ మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహాసభకు హాజరైన సిడిపిఓ శైలజ

రామన్నపేట, ఆగస్టు 18(తీన్మార్ న్యూస్): మండలంలోని బోగారం గ్రామంలో అంగన్వాడి సెంటర్లో నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా సిడిపిఓ శైలజ హాజరై మాట్లాడుతూ పిల్లల తల్లులకు మరియు బాలింతలకు 1000 రోజుల ప్రాముఖ్యత, రెండు సంవత్సరాల లోపు పిల్లలకు బ్రెయిన్ డెవలప్మెంట్ 80% ఉంటుందని, పిల్లలు సరి అయిన సమయంలో ఎదుగుదల ఉండాలంటే చిరుధాన్యాలు ఆహారంగా అందించడం ఎంతో మేలు చేస్తుందని పిల్లలకు విటమిన్ తో కూడిన ఆహారాన్ని అందించాలని అలాగే మహిళలు సఖి సెంటర్ పట్ల పూర్తి అవగాహన తోటి ఉండాలని తదితర అంశాలు పై మాట్లాడుతూ సూచనలు సలహాలు చేశారు. అనంతరం పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న



వారు అంగన్వాడి సూపర్వైజర్ హేమలత, అంగన్వాడీ టీచర్స్ మేడి శోభ, బత్తుల వసంత, ఆశా వర్కర్ జిల్లా సంధ్య, పిల్లల తల్లులు మరియు బాలింతలు పాల్గొన్నారు.

# రామన్నపేట మండల బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జన్మదిన వేడుకలు



రామన్నపేట, ఆగస్టు 18(తీన్మార్ న్యూస్): నకిరేకల్ నియోజకవర్గ, రామన్నపేట మండల కేంద్రంలో సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాట్లాడుతూ బానిసత్వానికి వ్యతిరేకంగా మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటను ఏలిన తొలి తెలంగాణ బహుజన విప్లవకారుడు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మేడి సంతోష్, మండల మహిళా అధ్యక్షురాలు కక్కిరేణి శిరీష, ఉపాధ్యక్షులు గూని రాజు, ప్రధాన కార్యదర్శి నకరికంటి నరసింహ, బాలగోని మల్లయ్య గౌడ్, మల్లయ్య యాదవ్, మేకల అజయ్ కుమార్, బివిఎఫ్ మండల కన్వీనర్ లల్లుకేశ్వర్, బొడ్డు తేజ, తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను సాధించాలి

**– గౌడ సంఘం అధ్యక్షులు బైరి రమేష్ గౌడ్**

ఆలేరు, ఆగస్టు 18(తీన్మార్ న్యూస్): సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను సాధించాలని కొలనుపాక గౌడ సంఘం అధ్యక్షుడు బైరి రమేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొలనుపాకలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న 373 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గంగుల శ్రీనివాస్, మోత్కూరి ఐలయ్య, కుమ్మరిండ్ల బాల నరసయ్య, బైరి పాపరాజు గౌడ్, బిక్షపతి గౌడ్, మిట్టపల్లి పండు గౌడ్, గౌడ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# నీటి వనరులను రక్షించడమే పునీత్ సాగర్ లక్ష్యం




ఆలేరు, ఆగస్టు 18(తీన్మార్ న్యూస్): నీటి వనరులను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరు ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కోటగిరి శేఖర్ అన్నారు. శుక్రవారం జరిగిన పునీత్ సాగర్ అభియాన్ అవగాహన కార్యక్రమం మరియు కాడెట్ల డిబేట్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్లాస్టిక్ & ఇతర వ్యర్థాలను తొలగించడం ద్వారా సముద్ర తీరాలు లేదా బీచ్‌లు మరియు నదులు & సరస్సులతో సహా ఇతర నీటి వనరులను శుభ్రపరిచే ప్రయత్నంలో ఎన్సీసీ ద్వారా పునీత్ సాగర్ అభియాన్ ప్రారంభించబడిందని,

హాబీచ్‌లు మరియు రివర్ ఫ్రంట్‌లను శుభ్రంగా ఉంచడం యొక్క ప్రాముఖ్యత గురించి స్థానిక జనాభాలో అవగాహన పెంచడానికి ఎన్సీసి అభ్యర్డులు ప్రయత్నిస్తున్నారని అన్నారు.హాఇది స్థానికులకు అవగాహన కల్పించడానికి మరియు 'స్వచ్ఛ భారత్' గురించి అవగాహన కల్పించడానికి తోడ్పడుతుందని అన్నారు. ఎన్సీసి అధికారి దూడల వెంకటేష్ మాట్లాడుతూ ఈ పునీత్ సాగర్ అభియాన్ ద్వారా నీటి లభ్యత పరిసరాలను శుభ్రపరచడమే కాకుండా, బీచ్‌ల పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే హానికరమైన ప్రభావాలు మరియు మన సహజ వనరులకు ప్లాస్టిక్ చేస్తున్న హాని గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఎన్ సిసీ అభ్యర్దులు సామూహిక అవగాహన ప్రచారాలను కూడా చేపట్టారని అన్నారు.

# అభివృద్ధిని చూసి వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ లోకి చేరికలు

**– కండువా కప్పి ఆహ్వానించిన శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి**

భువనగిరి టౌన్, ఆగస్టు 18(తీన్మార్ న్యూస్): భువనగిరి మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ మరియు బీజేపీ నాయకులు 50 మంది బిఆర్ఎస్ యువ నాయకులు జడల యశీల్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మరియు

పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి వారిని కండువా కప్పి పార్టీకిలోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్



జడల అమరేందర్ గౌడ్, గ్రామ సర్పంచ్ మకొళ్ల సత్తయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు గౌటి సతీష్, మాజీ సర్పంచ్ కొండ స్వామి, బిఆర్ఎస్ నాయకులు యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి వేడుకలు

**– ముఖ్య అతిథులుగా పాల్గొన్న భువనగిరి మాజి ఎంపి బూర నర్సయ్య గౌడ్**



ఇబ్రహీంపట్నం, ఆగస్టు 18(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం లో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి వేడుకలు ఈసి చంద్రశేఖర్ గౌడ్ మామ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో బొంగులూరు చౌరస్తా నుంచి ఇబ్రహీంపట్నం కట్టపైన ఉన్న సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్దకు భారీ ఎత్తున బైక్, కార్లు ర్యాలీతో చేరుకొని పాపన్న కి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైష్ణవి గార్డెన్ లో గౌడ సంఘం మీటింగ్ ను ఏర్పాటు చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి మాజి ఎంపి బూర నర్సయ్య గౌడ్ పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమములో గౌడ సంఘం అధ్యక్షులు, సొసైటీ అధ్యక్షులు, గౌడ సంఘం నాయకులు, గౌడ సంఘం యువజన నాయకులు, పెద్దలందరూ పాల్గొన్నారు.

# రాజాపేట తహసిల్దార్ ఎం. దామోదర్ యాదవ్

రాజాపేట, ఆగస్టు 18(తీన్మార్ న్యూస్): రాజాపేట మండల నూతన తహసిల్దార్ గా ఎం. దామోదర్ యాదవ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆయనకు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు. పలువురు మండల నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు.



# సమస్యలు మా దృష్టికి తీసుకురండి

**– పరిష్కారం దిశగా అడుగులు వేద్దాం**



ఖమ్మం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18(తీన్మార్ న్యూస్): ముదిగొండ మండలంలోని లక్ష్మీపురం గ్రామం నందు కేజీబీవీ హై స్కూల్ మరియు కళాశాల లో

ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సేవా సంస్థ మరియు కైలాసత్య ది ఫౌండేషన్ వారు సంయుక్తంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లల సమస్యలపై పనిచేస్తూ, అందులో భాగంగా 18 సంవత్సరాల లోపు ఆడ పిల్లలకు 21 సంవత్సరాల్లోపు మగ పిల్లలకు పెళ్లి చేయరాధని




18 సంవత్సరాల్లోపు పిల్లలందరూ ఎటువంటి సమస్యలు అన్న మాకు తెలియజేయగలరని, తద్వారా సంబంధిత అధికారుల అధికారులకు తీసుకెళ్లడం జరుగుతుంది అని తెలిపారు. అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్వో ఇందిరా ముదిగొండ మండల సిఎంఎస్ సంస్థ బాధ్యులు చింతమాల పాపయ్య, అధ్యాపకులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ శివాజీ సర్దార్ సర్వాయి పాపన్న



రామన్నపేట, ఆగస్టు 18(తీన్మార్ న్యూస్): మండలంలోని కక్కిరేణి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగాపలువురు మాట్లాడుతూ నైజం నావాబుల, జమీందారుల, దొరల ఆదిపత్య శక్తుల పై తిరుబాటు చేసి భువనగిరి కొటను 30 సం॥లు పాలించి, 400 వందల ఏళ్ళ క్రితమే కుల వృత్తి దారులందరికి శిస్తులు, పన్నులు మాపీ చెయించి, 14 కొటలు కట్టించి సామాజిక న్యాయం కొసం జ్యోతిరావు పూలే కంటే ముందే అగ్ర కులాలపై పొరాటం చేసిన బానిసత్వం ను సహించలేని బహుజనుల ఆశజ్యోతిగా,

తెలంగాణ శివాజిగా పెరొందిన దైర్యశాలి సర్వాయి పాపన్న గౌడ్ అని వారి జీవితం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోని ప్రజలను చైతన్యం చెయ్యాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వేముల సైదులు, గౌడ్ సంఘం నాయకులు నోముల సత్యనారాయణ, కొన్నే అశోక్ , ఈదులకంటి శివ కుమార్, పొలగొని రాజు, చిర్రబోయిన సత్యనారాయణ, గుండేపూరి యాదయ్య, ముసాజు నవీన్, వేముల లింగస్వామి, వెంకన్న, శ్రీకాంత్, మారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటా

**– బిఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి**

యాచారం, ఆగస్టు 18(తీన్మార్ న్యూస్): ఆపధలో ఉన్నవారికి ఆర్థిక సహాయం చేస్తు అండగా నిలుస్తుందని బిఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. యాచారం మండలం, నందివనపర్తి గ్రామానికి చెందిన మూలి నర్సింహా (టైలర్ ) గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న బిఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి నర్సింహా ని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10,000/- రూపాయలు అలాగే గత కొన్ని రోజుల క్రితం ప్రమాదంలో కింద పడి గాయపడ్డ కుమార్ ని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5000/- రూపాయ లు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్బంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతు ఆపదలో ఉన్న వారికి బిఎన్ రెడ్డి ట్రస్ట్ ఎల్ల వేళా లా అండగా ఉంటుందని, తనవంతుగా నిరుపేదలకు ఆపదలో ఉన్న వారికి ఎల్లప్పుడూ సేవలు అందిస్తూ ఉంటానని అన్నారు. ఉద్యోగం వ్యాపారం కోసం బయట ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు నిబంధనలు పాటించి హెల్మెట్ ధరించి భద్రతగా ప్రయాణించాలని సూచన చేశారు. ప్రాణం పోతే మళ్ళీ రాదని తగు జాగ్రత్తలు తీసుకోవాలని లేదంటే కుటుంబానికి తీరని ఇబ్బంది చేసిన వారిమీ అవుతామని అన్నారు. అనంతరం గ్రామంలో ప్రమాదాల బారిన పడిన వారినీ పరామర్శిస్తూ వారి ఆపద సాపదలను





అడిగి తెలుసుకున్నారు. సహాయం చేసిన బిఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి కి మూలి నరసింహ, పోలోజు కుమార్ ధన్యవాదాలు తెలియజేసారు. ఈ యొక్క కార్యక్రమములో వార్డు సభ్యులు మేకం శంకర్, నూకం మహేంధర్, బిఆర్ఎస్ అధ్యక్షులు పంది సుధాకర్, ముచ్చర్ల వెంకట రమణ, కొంగరి బిక్షపతి తధితరులు పాల్గొన్నారు.

# గడిగే శ్రీకాంత్ గౌడ్ అంతిమయాత్రలో పాల్గొన్న మల్రి నిరంజన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 18(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్లలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గడిగే శ్రీకాంత్ గౌడ్ మరణించిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు మల్రి నిరంజన్ రెడ్డి శుక్రవారం రోజు ఆదిభట్లకు విచ్చేసి పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. అనంతరం అంతిమ సంస్కారాలకు జరుగుతున్న పనులను తానే స్వయంగా ముందుండి చూసుకొని అయిన ఖర్చును మొత్తం కుటుంబ సభ్యులకు అందజేశారు. శ్రీకాంత్ మరణం కుటుంబానికి,గ్రామానికి,



కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక నాయకులు పాండురంగారెడ్డి, శివ సింగర్, గ్రామ ప్రజలు, బంధు మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత చాటుదాం....జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించుకుందాం

**– ఆలేరు లో జరిగిన ప్రెస్ క్లబ్ సమావేశం లో అధ్యక్షులు ఖుర్షీద్ పాషా**



భువనగిరి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18(తీన్మార్ న్యూస్): ఐక్యత చాటుదాం,జర్నలిస్టుల సమస్యలపై పోరాడి సాధించు కుందామని ఆలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మొహమ్మద్ ఖుర్షీద్ పాషా అన్నారు. శుక్రవారం ఆలేరు లోని రహదారి బంగ్లా లో జరిగిన ప్రెస్ క్లబ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో గౌరవ ప్రదమైన వృత్తి జర్నలిజం అని, సమాజంలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులను ప్రజలకు ఉన్నది ఉన్నట్లుగా అందించడం వల్లనే జర్నలిస్టులకు గౌరవం పెరుగుతుందన్నారు. ఆలేరు లో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు తోట మల్లయ్య, పి.మాధవ రెడ్డి, ఎలుగల కుమార స్వామి, వంగరి శివ కుమార్, సామల సిద్దులు, ప్రెస్ క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమకొండ ఉపెంద్రాచారి, ప్రధాన కార్యదర్శి ఆరే భానుప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ముల్లెక్కల రవి కుమార్, దాసి శంకర్, కోశాధికారి గుండు మహేందర్, సభ్యులు కొరుటూరు ఉపేందర్, కూళ్ల సిద్దులు, సాయి రామ్, మంచన మల్లేశం, దూడల సాగర్, ఆరే సాయి, నరేష్, ఖైరీ విశ్వనాథం, మొహమ్మద్ షానూర్ బాబా, చింతకింది వెంకటేష్, చింతకింది కృష్ణ, పోతుగంటి సంపత్ కుమార్, గుండు మధుసూదన్, మొహమ్మద్ జహంగీర్, సందెన శంకర్, పాకాల హరీష్, బీ.నరేష్, ఏం.సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుడికి గాయాలు

రాజపేట, ఆగస్టు 18(తీన్మార్ న్యూస్): మండలంలోని కుర్రారం గ్రామానికి చెందిన బూరుగు దశరథ గౌడ్ శుక్రవారం ఉదయం రోజు మాదిరిగా వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుండి కింద పడడంతో గాయాల పాలయ్యాడు.



వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు.

# నూతన గృహప్రవేశం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్



ఆలేరు, ఆగస్టు 18(తీన్మార్ న్యూస్): ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు ఆలేరులో నిర్మించుకున్న నూతన గృహప్రవేశానికి శుక్రవారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ హాజరైనారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మోట కొండూరు వైస్ ఎంపీపీ ఇల్లందుల మల్లేష్ గౌడ్, ఆర్టిఏ నెంబర్ పంతం కృష్ణ, కౌన్సిలర్ బేతి రాములు, పలు గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# పలారం బండి ఊరేగింపు కార్యక్రమానికి మంత్రి నిరంజన్ రెడ్డి కి ఆహ్వానం



ఇబ్రహీంపట్నం, ఆగస్టు 18(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, ఉప్పరిగూడెం గ్రామంలో యువసేన యూత్ ఆధ్వర్యంలో ఆగస్టు 20 ఆదివారం రోజున సాయంత్రం 6 గంటలకు నిర్వహించే పలారం బండి ఊరేగింపు కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు మంత్రి నిరంజన్ రెడ్డి ని ఉప్పరిగూడ యువసేన యూత్ సభ్యులు ఆహ్వానించారు. ఈ యొక్క కార్యక్రమంలో శివ యాదవ్, శ్రీశైలం, శివ, విశాల్, విక్రమ్ చందు, బన్నీ, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసి ఉన్న మూడు ఇండ్లలో చోరీ





రాజాపేట, ఆగస్టు 18(తీన్మార్ న్యూస్): తాళం వేసి ఉన్న ఇంటిలో గురువారం రాత్రి దొంగలు చొరబడి విలువైన వస్తువులు మరియు నగదును ఎత్తుకెళ్లిన సంఘటన రాజపేట మండలం, బొందుగుల గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బోందుగుల గ్రామానికి చెందిన గొల్లూరి ఉప్పలయ్య ఈ నెల 12 వ తేదీన ఇంటికి తాళం వేసి హైదరాబాద్ లోని తన కొడుకు దగ్గరకు వెళ్లి గత రాత్రి తిరిగి వచ్చేసరికి ఇంటి తాళం పగిలి ఉంది. 50 తులాల వెండి మరియు కొంత నగదును దొంగలు దోచుకెళ్లారు. అలాగే తాళాలు వేసి ఉన్న ఇప్ప సురేష్ ఇంటిలో నుండి 7 తులాల వెండి, అయిలయ్య ఇంటి నుండి 15 తులాల వెండి ని దొంగలు దోచుకెళ్లారు. సంఘటన స్థలాన్ని ఏసిపి శివరాం రెడ్డి సందర్శించారు. ఈ విషయంపై బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## దుర్గా భవాని మాత మఠనిర్మాణ భూమి పూజ



మక్తల్, ఆగస్టు 18(తీన్మార్ న్యూస్): మక్తల్ మండలంలోని కర్ని గ్రామంలో వెలసిన శ్రీ లింగమయ్య స్వామి దేవాలయ సమీపంలో దుర్గా భవాని మాత మటనిర్మానానికి భూమి పూజ చేశారు.

## అనుమానాస్పదంగా మహిళ మృతి



రాజాపేట, ఆగస్టు 18(తీన్మార్ న్యూస్): అనుమానస్పదంగా మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని చల్లూరు గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సట్టా మాధవి (28) అనుమానాస్పదంగా మృతి చెందింది. మహిళ మృతి పై అనుమానం వ్యక్తం చేసిన పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై సుధాకర్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

# వామ్మో జ్వరాలు..! బాధితుల పరుగు

అనంత :చలికాలం పూర్తయి వేసవి ప్రారంభమవుతోంది. ప్రకృతిలో పలుమార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఇందుకు అనుగుణంగా ఆరోగ్య జాగ్రత్తలు పాటించకపోవటం, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రత లేకపోవడం, కాలువలు శుభ్రం చేయకపోవడం వంటి సమస్యలున్నాయి. ఈ క్రమంలో ప్రజలు పెద్దఎత్తున జ్వరాలబారిన పడుతున్నారు. గడిచిన వారం రోజుల్లో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు నిర్వహించిన ఇంటి ఇంటి సర్వేలో అనంతపురం జిల్లాలో 2,876, శ్రీసత్యసాయి జిల్లాలో 2221 కేసులు నమోదయ్యాయి. జ్వరం, దగ్గు, జలుబు, గొంతునొప్పి, వైరల్ ఫీవర్ వంటి తదితర వాటి బారినపడిన బాధితులు ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యశాలలకు పరుగులు తీస్తున్నారు. ప్రజలు కొంతమంది ప్రైవేట్ వైద్యులు, ఆర్ఎంపీలను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా వారు వివిధ పరీక్షలు చేయిస్తూ మెరుగైన వైద్యచికిత్సల పేరుతో అధిక ఫీజులు దండుకుంటున్నారు. మార్చి నుంచి జులై వరకు కాలానుగుణ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని వైద్యనిపుణులు చెబుతున్నారు. వేసవి కాలం ప్రారంభం కావడంతో శరీరంలో సహజంగా కొన్ని మార్పులు వస్తాయని, వీటికి అనుగుణంగా ఆరోగ్య జాగ్రత్తలు పాటించడంతో పాటు ఆహార అలవాట్లను మార్చుకుంటే సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చునని సూచిస్తున్నారు. ఈ సీజన్లో జీర్ణవ్యవస్థకు సంబంధించి డయేరియా, కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు, మలంలో రక్తం పడటం, ఆకలి కాకపోవటం, జాండీస్, టైఫాయిడ్, మలేరియా, డెంగీ, చిన్న పిల్లలకు గొంతునొప్పి, గొంతువాపు, నిమోనియా, ఊపిరితిత్తుల సమస్యలు, చెవిలో చీముకారడంతోపాటు శ్వాసకోస సమస్యలు వస్తాయని వైద్యులు వివరిస్తున్నారు. ఈనెల నుంచి జులై వరకు వచ్చే కాలాన్ని సంధికాలం అంటాం. సీజనల్గా వ్యాధులు రాకుండా ఉండాలన్నా, వచ్చినప్పుడు వాటి నుంచి బయటపడాలన్నా



కచ్చితంగా కొన్ని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి. శారీరక పరిశుభ్రత పాటించడం, సమతుల్యమైన ఆహారం తీసుకోవడం, కాచి చల్లార్చిన నీటిని తాగటం వల్ల కొన్ని వ్యాధులు రాకుండా నివారించవచ్చు. అలాగే బయట దొరికే పానీపూరి, గోబీ మంచూరి యా తదితర చాట్స్ (జంక్ఫుడ్స్), నూనెలో వేయించిన తినుబండరాలు అసలు తినకూడదు. ఉడకబెట్టిన పదర్థాలను తినటం మంచింది. వేసవి కాలంలో ఎక్కువగా వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంది. నాలుకపై తడి ఆరిపోయే పరిస్థితులు ఎక్కుమందిలో ఉంటాయి. వడదెబ్బకు గురికాకుండా నిమ్మ, చెరకుతోపాటు పలురకాల పండ్ల రసాలను ఎక్కువగా తీసుకోవాలి. డీహైడ్రేషన్కు గురైనవారు ప్రతి గంటకు 200 ఎం.ఎల్. ఓఆర్ఎస్ తీసుకుంటే శక్తి పొందవచ్చు. వేసవికి అనుగుణంగా దుస్తులు ధరించటం వల్ల శరీరానికి రక్షణ ఉంటుంది. ఆరోగ్య సమస్య తలెత్తినప్పుడు మొదట వైద్యుడిని సంప్రదించి వారి సూచనల మేరకు చికిత్స తీసుకోవాలి. కొంతమంది అనవసరంగా ఇచ్చే యాంటిబయటిక్స్ మందులు వినియోగించకూడదు. ఇలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.

# సూపర్స్పెషాలిటీ ఆసుపత్రిలో 2 నెలల్లో 3 అరుదైన శస్త్రచికిత్సలు

అనంత: అనంతపురంలోని సూపర్స్పెషాలిటీలో ఆధునిక వైద్య సౌకర్యాలున్నాయని ప్రభుత్వ సర్వజనవైద్యశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, సర్వజన, సూపర్స్పెషాలిటీ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు రఘునందన్, సుబ్రహ్మణ్యం తెలిపారు. సూపర్స్పెషాలిటీ ఆసుపత్రిలో విలేకరులతో మాట్లాడారు. రెండునెలల వ్యవధిలో న్యూరోసర్జరీ విభాగం హెచ్వోడీ భాస్కర్ నేతృత్వంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు రవితేజ, భాస్కర్, పీడియాట్రిక్, అనస్తీషియా వైద్యుల సమన్వయంతో ముగ్గురికి అరుదైన శస్త్రచికిత్సలు విజయవంతంగా చేసినట్లు వివరించారు. పెనుకొండకు చెందిన ఐదు నెలల బిందుకు మూర్ఛ రావటంతో తల్లిదండ్రులు వనజ, నవీన్కుమార్ ఇక్కడి తీసుకొచ్చారు. పరీక్షల్లో బ్రెయిన్ట్యూమర్గా నిర్ధారించారు. పరిస్థితి విషమంగా ఉండటం, మత్తుమందు ఇచ్చి నాలుగు గంటల పాటు శస్త్రచికిత్స చేయాల్సి ఉండటంతో బెంగుళూరుకు తీసుకెళ్లాలని సూచించారు. తల్లిదండ్రులు ఆర్థికస్థోమత లేదనడంతో ఇక్కడి వైద్యులు శస్త్రచికిత్స చేసి ట్యూమర్ను తొలగించారని తెలిపారు పామిడి మండలం పొగరూరుకు చెందిన వరలక్ష్మి కుమారుడు రాజేష్(12)కి పుట్టినప్పటి నుంచే గుండెజబ్బు ఉంది. ఇటీవల తలనొప్పి అధికంగా రావటంతో పరీక్షలు చేయగా మెదడులో చీముగడ్డ ఉన్నట్లు గుర్తించి తొలగించారన్నారు. గుంతకల్లుకు చెందిన మస్తాన్వలి(25) తలనొప్పి



వస్తోందని ఆసుపత్రికి వచ్చాడు. తలలో క్యాన్సర్గడ్డ ఉందని తేలటంతో శస్త్రచికిత్సతో తీసేశారు. ఇలాంటి శస్త్రచికిత్సలు హైదరాబాద్, బెంగుళూరు వంటి నగరాల్లో చేస్తారని, సుమారు రూ.4 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు ఖర్చవుతుందన్నారు. ఇక్కడ ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా సేవలు అందించామని చెప్పారు. పేదలు ఇక్కడి సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనస్తీషియా హెచ్వోడీ నవీన్, అసోసియేట్ ప్రొఫెసర్లు అరుణలత, యదుభూషణ్రెడ్డి, పీడియాట్రిక్ వైద్యులు సంజీవప్ప, శంకరనారాయణ, టెక్నీషియన్లు వన్నూరువలి, పవన్కుమార్, కిరణ్మయి, అశోక్ను అభినందించారు.

# ఉపాధిహామీలో అవినీతి కహానీ!

కళ్యాణదుర్గం: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిర్వహణ అవినీతికి చిరునామాగా నిలుస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో వలస నివారణకు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన పథకంలో అడుగడుగునా లోపాలు వెలుగుచూస్తున్నాయి.జిల్లా వ్యాప్తంగా 2021–22 సంవత్సరంలో 16,530 పనులు, 2022–23 సంవత్సరంలో 17,946 పనులు జరిగినట్లు అధికారుల దస్త్రాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికి సంబంధించి బోర్డులు ఏర్పాటు చేశామని దస్త్రాల్లో రాయడం గమనార్హం. క్షేత్రస్థాయిలో కొన్ని మండలాల్లో పనులు చేసిన చోట ఎక్కడా అవి కనిపించడం లేదు. అధికారులు, సిబ్బంది కుమ్మక్కై బోర్డుల ఏర్పాటుకు సంబంధించిన సొమ్మును కాజేసినట్లు ఆరోపణలున్నాయి. ఉపాధిహామీ పనుల్లోనూ కక్కుర్తి పరులు ఉండడంతో ఉన్నతాధికారుల కళ్లుగప్పి అవినీతికి పాల్పడుతున్నారు. జీజీఐ (గుడ్ గవర్నెన్స్ ఆఫ్ ఇండియా) నాణ్యతగా పనులు ఉండాలని, దస్త్రాలు సక్రమంగా ఉండాలని ప్రభుత్వ నిబంధనలు చెబుతున్నాయి. ఉపాధిహామీ పథకం కింద ఫారంపాండ్లు, డకౌట్ పాండ్లు, అమృత్సరోవర్, పొలాల చుట్టూ కందకాల తవ్వకాలు, పండ్లతోటల పెంపకం, చెరువులు, కాలువలు, చెక్డ్యాంలలో పూడికతీత, రెండు గ్రామాలకు మధ్య మట్టిరోడ్డు, పొలాలకు వెళ్లే దారుల పనులు జరుగుతున్నాయి. ఆయా పనుల చోట్ల నాణ్యత, కూలీలు వివరాలు దస్త్రాల్లో నమోదు చేస్తున్నారు. ఇందులోనూ బోర్డుల వివరాలు చేరుస్తున్నారని విశ్వసనీయ సమాచారం. జిల్లాలోని ఓ మండలానికి చెందిన ఉపాధి హామీ అధికారులు, సిబ్బంది ఒక్కటై 2021–22 సంవత్సరంలో 849 పనులకు సంబంధించి బోర్డులు ఏర్పాటు చేశామని చేతివాటాన్ని ప్రదర్శించారు. దీనిపై ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మండలస్థాయి అధికారులను ఇప్పటికే పక్క మండలాలకు బదిలీ చేయించారు. అవినీతి పరులు మా మండలాలకు వద్దని అక్కడి వారి నుంచి ఒత్తిళ్లు వస్తున్నట్లు సమాచారం. ఉపాధి హామీ పథకం కింద జరిగిన పలు రకాల పనులకు సంబంధించి ఆ ప్రాంతంలో ఏ మేరకు



పనులు జరిగాయి, ఎంత మొత్తం, ఏ సంత్సరం తదితర వాటి వివరాలు స్పష్టంగా ఉండే విధంగా బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఒక్కోబోర్డుకు 2ఐ6 సైజ్ ఉన్న బోర్డుకు రూ.700 (నామఫలక బండ), 3ఐ4 రూ.1,600 (కాంక్రీట్తో కూడిన నామఫలకం) కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేస్తోంది. ఇక్కడా చేతివాటాలు ప్రదర్శిస్తున్నారు. బోర్డుల ఖాతాలు ఏపీవో, ఈసీ, పంచాయతీ బ్యాంకు ఖాతాలకు మొత్తం ప్రభుత్వం నుంచి జమ అవుతుంది. ఇందులోనూ ఈసీ, ఏపీవో జాయింట్ బ్యాంకు ఖాతా ఉంటుంది. టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లతో కుమక్కై కొన్ని మండలాల్లో బోర్డులకు సంబంధించిన సొమ్మును కాజేయడంతో ఉన్నతాధికారులు వారిపై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పనులు జరిగాయి. వీటిపై బహిరంగ విచారణ చేపట్టాం. పలు అంశాలకు సంబంధించి అన్నీ బహిర్గతం చేశాం. పనులు చేయకపోయినా, బోర్డుల ఏర్పాటు లేకున్నా, కూలీలకు డబ్బులు పడలేదన్న విషయాల్లో జనరల్ నోటీసులు సుమారుగా 13 వేల మందికి నోటీసులు ఇచ్చాం. బోర్డులు ఏర్పాటు చేయని వారికి 2,500 మందికి షోకాజు నోటీసులిచ్చా. జీవో నంబరు 98 ప్రకారం ఒక అవకాశం కల్పిస్తాం. అంతకు మించితే చర్యలు తీసుకుంటాం.

# అటు మురుగు.. ఇటు వణుకు

కుప్పం: అయినా మౌలిక వసతులు లేక ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. రాజకీయంగా ఎంతో ప్రాము ఖ్యత సంతరించుకున్న కుప్పం.. మూడు రాష్ట్రాల కూడలి ప్రదేశంలో నెలకొంది. రెండేళ్ల క్రితం పురపాలక సం ఘంగా ఏర్పాటై.. ఎన్నికలకు రాష్ట్రం మొత్తం ఇటువైపు చూసేలా చేసింది. అయితే ఎన్నికల తరువాత అభివృద్ధి పనులు అంతంత మాత్రంగా మారి.. వార్డుల్ను మౌలిక వసతులు నోచుకోక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురుగునీటి కాలువలకు నోచుకోక ఇళ్ల మధ్య నిల్వ ఉండే మురుగునీటితో అవస్థలు పడుతున్నారు. పారిశుద్ధ్య చర్యలు లేకపోవడంతో ఆస్పత్రులకు వెళ్లే రోగుల సంఖ్య పెరిగింది. పురపాలక సంఘ పరిధిలోని అర్బన్ కాలనీ, మోడల్ కాలనీ, జయప్రకాష్ రోడ్డు, విజయలక్ష్మీరోడ్డు, షికారీ కాలనీ, ఫిష్షర్ కాలనీ తదితర ప్రాంతాల్లో మురుగునీటి కాలువలు నిర్మాణానికి నోచుకోక రోడ్లపైనే మురుగు నిలుస్తోంది. దీని కారణంగా దోమలు వృద్ధి చెంది ప్రజలు తరచూ జ్వరాల బారిన పడుతున్నారు. కుప్పం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో గత మూడు రోజుల్లో 563, 320, 400 మంది ఔట్ పేషంట్లు రాగా, వీరిలో అధికంగా జ్వరాల బారిన పడిన వారు ఉన్నారు. పురపాలక



సంఘ పరిధిలో ఉన్న ఫాగింగ్ యంత్రాన్ని నామమాత్రంగా వినియోగిస్తున్నారు. దోమల నియంత్రణకు కొన్ని వార్డులకు మాత్రమే ఫాగింగ్ పరిమితం చేసి మిగిలిన వార్డులో ఫాగింగ్ చేయడం లేదు. ఒక్కసారి ఫాగింగ్ చేయాలంటే రూ.20 వేల వరకు ఖర్చు వస్తుండటంతో పురపాలక అధికారులు యంత్రాన్ని కార్యాలయానికే పరిమితం చేశారు. ఈ విషయమై పురపాలక కమిషనర్ రవిరెడ్డిని వివరణ కోరగా.. వార్డుల పరిధిలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. వార్డుల్లో మురుగునీటి కాలువలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

# అప్పులతోనే ఇళ్ల నిర్మాణం..

గుంటూరు:జగనన్న కాలనీలకు సౌకర్యాలు కల్పించి వెంటనే ఇళు పూర్తిచేసే విధంగా కృషి చేయాలని, ఇళ్ల నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేయాలని సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. వట్టిచెరుకూరు మండలం, ఇంజనంపాడు, పుల్లడిగుంట వద్ద ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన జగనన్న కాలనీలలోని ప్లాట్లను సిపియం నాయకుల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఇంజనంపాడు వద్ద బేస్ మట్టం వరకు మాత్రమే పూర్తి అయ్యాయన్నారు. పుల్లడిగుంట వద్ద పుల్లడిగుంట, కొర్నెపాడు తదితర గ్రామాలకు కేటాయించిన స్థలంలో 50శాతం వరకూ పూర్తి అయ్యాయన్నారు. అర్థిక స్థోమత ఉన్నవారు, ఇంకొందరు అప్పు తెచ్చి, ఇళ్లు నిర్మించుకుంటున్నారన్నారు. లబ్దిదారుల నెలవారీ సంపాదన వడ్డీలకే సరిపోతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ.1,80,000లు బేస్ మట్టం వరకు మాత్రమే సరిపోతుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంటి నిర్మాణానికి కనీసం రూ.5లక్షలు మంజూరు చేయాలని కోరారు. వీటితో పాటు జగనన్న కాలనీలకు రోడ్లు, డ్రైనేజి, మంచి నీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సిపియం నాయకులు బి.లక్ష్మణరావు, వై.కష్ణకాంత్, అఖిల్, రాజేష్ పాల్గొన్నారు. ఎంటిఎంసీ పరిధిలోని మెల్లంపూడి ఎస్సీ కాలనీ వాసులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల పరిధిలోని మెల్లంపూడి ఎస్సీ కాలనీలో సంక్షేమ పథకాలపై సిపిఎం బృందం సర్వే నిర్వహించింది. పలు సంక్షేమ పథకాలు అమలు తీరుపై కాలనీవాసులను సిపిఎం నాయకులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు కోత



విధించేందుకు అనేక నిబంధనలు పెట్టిందని, దీనివలన అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందడం లేదని ఆయన విమర్శించారు. 1000 చదరపు అడుగుల పైబడి నివాస స్థలంలో ఇల్లు వేసుకొని పేదలు ఉంటే, సంక్షేమ పథకాలు వర్తించవని అధికారులు చెప్పడం అన్యాయమన్నారు. అదేవిధంగా 200 యూనిట్లు పైబడి విద్యుత్ వాడకం వాడారని, ఫోర్ వీలర్ వాహనం ఉందని సంక్షేమ పథకాలలో భాగమైన పింఛన్లు, తెల్ల రేషన్ కార్డులు రద్దు చేస్తామని గ్రామ సచివాలయ అధికారులు చెప్పడం వలన పేదలు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే కొర్రీలు పెట్టకుండా సంక్షేమ పథకాలను పేదలకు వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఎస్సీ కాలనీలలో సరైన మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థను పటిష్ట పరిచి పూర్తిగా డ్రైనేజీ కాలువలు నిర్మించాలని, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి కంచర్ల సాంబశివరావు, కురగంటి ప్రభాకర్, చందు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# సహజ వనరులు కొల్లగొట్టేస్తున్నారు

అనంతపురం:తాడిపత్రి నియోజకవర్గంలోని పెన్నా నదిని వైకాపా నాయకులు వాటాలేసుకుని తవ్వుకుంటున్నారు. సజ్జలదిన్నె, పెద్దపప్పూరు ప్రాంతాల్లో నిత్యం వందలాది ట్రాక్టర్లు, టిప్పర్లలో ఇసుక తరలిస్తున్నారు. స్థానికంగా వైకాపా నాయకులు ఉదయం 4 నుంచి 11 గంటల వరకు ఇసుకను ఇతర జిల్లాలకు తరలిస్తున్నారు. సాయంత్రం వేళల్లో తాడిపత్రి పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు తీసుకుపోతున్నారు. బహిరంగంగా జరుగుతున్నా పోలీసులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. రాయదుర్గం నియోజకవర్గం పరిధిలో వేదవతి నదిలో రాత్రి, పగలు తేడా లేకుండా ఇసుక తరలిపోతోంది. ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించి ఓ చోట నిల్వ చేస్తున్నారు. అక్కడి నుంచి టిప్పర్ల ద్వారా బళ్లారి, బెంగళూరుకు తరలిస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధి కుమారుడి నెలకు రూ.50 లక్షల వరకు వాటా అందుతున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. ఉమ్మడి అనంత జిల్లాలో వైకాపాకు చెందిన కొందరు ప్రజాప్రతినిధులు ప్రకృతి సంపదనే ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకున్నారు. అనుమతులు లేకుండానే ఇసుక, మట్టి యథేచ్ఛగా తరలిస్తున్నారు. అనుచరుల్ని క్షేత్రస్థాయిలో ఉంచి వ్యవహారం నడిపిస్తున్నారు. పట్టణాలకు ఇసుక, ప్రైవేట్ లేఅవుట్లకు మట్టిని తరలించి నిత్యం రూ.లక్షల్లో వెనకేసుకుంటున్నారు.

# అనిశా వలలో మహిళా వీఆర్వో..!

మడకశిర,రొళ్ల,: భూమి ఆన్లైన్ నమోదు, పట్టాదారు పాసు పుస్తకం కోసం రైతు నుంచి రూ.6 వేలు లంచం తీసుకుంటూ మహిళా వీఆర్వో అవినీతి నిరోధక శాఖ (అనిశా)కు పట్టుబడ్డారు. ఈ ఘటన మండల కేంద్రం రొళ్లలో జరిగింది. రొళ్ల మండలం కాకీ పంచాయతీ అప్పేపల్లికి చెందిన రైతు గోవిందరెడ్డి తండ్రి ఏడేళ్ల కిందట మృతి చెందారు. తండ్రి పేరున ఉన్న భూమిని తల్లి రంగమ్మ పేరు మీదుగా పాసు పుస్తకం చేయించుకోవడం కోసం దొడ్డేరి వీఆర్వో లక్ష్మీదేవిని కలిశాడు. పాసుపుస్తకం చేయించాలంటే రూ.15వేలు లంచం ఇవ్వాలని వీఆర్వో డిమాండ్ చేశారు. రూ.9వేలు ఇస్తానని బేరం కుదుర్చుకొని.. ముందస్తుగా రూ.3 వేలు ముట్టజెప్పారు.

అనంతరం రైతు గోవిందరెడ్డి అంత డబ్బు ఇచ్చుకోలేక అనిశా అధికారులను చరవాణి ద్వారా ఆశ్రయించారు. మిగిలిన రూ.6వేలు రొళ్లలో వీఆర్వో లక్ష్మీదేవి నివాసం ఉంటున్న గృహంలో రైతు ఇస్తుండగా అనిశా అధికారులు పక్కా ప్రణాళిక ప్రకారం దాడి చేసి నగదు స్వాధీనం చేసుకుని వీ ఆర్వోను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేశారు. శుక్రవారం అనిశా కోర్టులో హాజరు పరుస్తున్నట్లు కర్నూలు జిల్లా ఏసీబీ డీఎస్పీ శివనారాయణస్వామి తెలిపారు. ఈ దాడిలో ఇన్స్పెక్టర్లు ప్రభాకర్, మోహన్ప్రసాద్, శంకర్రెడ్డి, హేమంత్కుమార్రెడ్డి, శాంతిలాల్, సిబ్బంది పాల్గొన్నారు

# ఇన్ఫ్లూఎంజా వ్యాధిపై అవగాహన




ఆదోని:ఇండియన్ మెడికల్ అసోసియేషన్, లయన్స్ క్లబ్ సంయుక్తంగా ఇన్ఫ్లూఎంజా (హెచ్3ఎన్2) వ్యాధిపై ఆదోని పట్టణంలో అవగాహన కల్పించారు. పట్టణంలో మాస్కులు, కరపత్రాలు పంచి చైతన్యం చేశారు. ఈ సందర్భంగా ఐఎంఏ అసోసియేషన్ సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ గోపీనాథ్, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ హరీష్, అధ్యక్షురాలు డాక్టర్ ఉషారావు మాట్లాడారు. హెచ్3ఎన్2 దేశంలో ఎక్కువగా వ్యాపిస్తోందన్నారు. గాలి ద్వారా వ్యాప్తి చెందే వ్యాధి కనుక మాస్కులు ధరించడం, గుంపుల్లో ఉండకూడదని, ఎక్కడబడితే అక్కడ ఉమ్మి వేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కిరణ్ కుమార్, ఈసీ మెంబర్ డాక్టర్ రఘునాథ్, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ధర్మారెడ్డి, రీజియన్ ఛైర్మన్ ప్రసాదరావు, ఈసీ మెంబర్లు, వనపరాజు, గోవింద రాజమూర్తి, గోవిందరావు పాల్గొన్నారు.

# సిసిఐ ద్వారా పత్తిని కొనుగోలు చేయాలి



ఆలూరు:పత్తిని ప్రభుత్వం సిసిఐ ద్వారా రైతుల నుంచి కొనుగోలు చేయాలని తెలుగు రైతు కమిటీ రాష్ట్ర కార్యదర్శి సి.నారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. ఆలూరు టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు పండించిన పత్తి గిట్టుబాటు ధర లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురి అవుతున్నారన్నారు. అకాల వర్షాల వల్ల పత్తి తీవ్రంగా నష్ట పోయారని, శనగలను కూడా రైతు భరోసా కేంద్రాల్లో నామ మాత్రంగా కొనుగోలు చేస్తున్నారన్నారని అన్నారు. పూర్తి స్థాయిలో రైతులు పండించిన శనగలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్థికంగా చితికిపోయిన రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఇలాగే కొనసాగితే రైతులకు సేద్యం భారంగా మారి క్రాప్ హాలిడే ప్రకటించే అవకాశం ఉందన్నారు. పంటలకు గిట్టుబాటు ధర లేక ఆలూరు ప్రాంతంలో బ్రతుకు దెరువు కోసం రైతులు వలసలు వెళ్తున్నారన్నారు. వేసవి సమీపిస్తుండటంతో తాగు నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చెప్పట్టాలని ఆయన కోరారు. సమావేశంలో కుందన గుర్తి సర్పంచ్ పురుషోత్తం, టీఎన్టీయుసి జిల్లా నాయకులు నాగరాజు, పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ వెంకటేష్, టీడీపీ నాయకులు జిలాని, తెలుగు యువత నాయకులు ఉరుకుందు,ఈరన్న పాల్గొన్నారు.

# సర్వర్ షట్ డౌన్.. నిలిచిన ప్రభుత్వ సేవలు

హిందూపురం : ప్రభుత్వ కార్యాలయాల్లో సర్వర్ పనిచేయకపోవడంతో ప్రభుత్వ సేవలన్నీ ఒక్కసారిగా నిలిచిపోయాయి. దీంతో ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రజలు సైతం ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రతిరోజు ఉదయం విధులకు హాజరైన వెంటనే ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్‌లో ముఖ ఆధారిత హాజరు వేయాల్సి ఉంటుంది. అయితే ఉదయం నుంచి సర్వర్ పని చేయకపోవడంతో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు ముఖ ఆధారిత హాజరు సైతం వేయలేకపోయారు. దీంతో పాటు నిత్యం కళకళలాడే సబ్ రిజిస్టర్ కార్యాలయం ఒక్కసారిగా బోసిపోయింది. ఆర్థిక సంవత్సరం చివరి నెల కావడంతో పురపాలక సంఘ కార్యాలయంలో పట్టణ ప్రజలు వారు చెల్లించాల్సిన ఇంటి పన్నులు, నీటి పన్నులతో పాటు ఇతర పన్నులు చెల్లించడానికి కార్యాలయానికి వచ్చి సర్వర్ పని చేయకపోవడంతో వెనుతిరిగారు.

# కష్టాల్లో ఉన్న వారికి సాయం చేయాలి

రాయదుర్గం సాటి మనిషి కష్టాల్లో ఉంటే వారికి సహాయ సహకారాలు అందించి ప్రేమతో చూడాలని రాయదుర్గం ఎమ్మెల్యే, విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. స్థానిక ముస్లిం సామాజిక వర్గం రాయదుర్గం పట్టణ పొలిమేరలో ఏర్పాటుచేసిన 'దీని ఇస్తెమా' ఆధ్యాత్మిక సదస్సుకు హాజరై ముస్లిం మత గురువులు పెద్దలతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి మంచి చేస్తే తమకు కూడా మంచి జరుగుతుందన్నారు. ప్రజల్లో భక్తి భావం పెంపొందించేందుకు ఇస్తెమాను నిర్వహించడం హర్షణీయం అన్నారు. వీటివల్ల ధార్మిక భావం బలపడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముస్లిం మత గురువులు హాజరై సందేశాలు ఇవ్వడం అభినందనీయం అన్నారు. మత గురువులు మాట్లాడుతూ అల్లాహ్ ప్రసాదించిన జీవితం, ఖురాన్ లో చెప్పబడిన సందేశం గ్రహించినప్పుడే జీవితం ధన్యం అవుతుందన్నారు. ప్రతిరోజు ఐదు పూటలా నమాజ్ చేయాలని, రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష, పేదలకు జకాత్, ధనవంతుడు హజ్ మక్కాయాత్ర చేయాలన్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం సదస్సు ముగిసింది.ముఖ్య అతిథులుగా ముఫ్తీ జైద్‌సాబ్,మక్సు థాలం, మౌలానా రషీద్ ఆలం, అస్లాం, హఫీజ్, అల్తాఫ్, మంజూరు,అబ్దుల్ వహాబ్ తదితరులు పాల్గొన్నారు. నిర్వాహకులు ముతవల్లి బాషా, ఇస్మాయిల్ ముస్తాక్, హబీబ్ జాకీర్, రహంతుల్లా ముస్తఫా, ప్రభుత్వ ఖాజీ సైపుల్లా సబ్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ శ్రీనివాస్ యాదవ్, ఫకృద్దీన్, దాదు, మున్నా రాయదుర్గం, కళ్యాణదుర్గం, కనేకల్, కంబదూరు తదితర ప్రాంతాలకు చెందిన ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# అక్రమ తవ్వకాలు.. అడ్డుకోని అధికారులు..

ఆసిఫాబాద్: జిల్లాలో గనుల శాఖ నిస్తేజంగా మారింది. నిర్దేశించిన భూ విస్తీర్ణంలో తవ్విన ఖనిజాన్ని తూకం వేసి అందుకు అనుగుణంగా సీనరేజి రుసుం విధించడం, అధికలోడ్ వాహనాన్ని జప్తు చేయడం, జరిమానా విధించడం మచ్చుకైనా కనిపించడం లేదు. వెరసి లీజు గడువు ముగిసినా.. ఇష్టానుసారంగా భారీ లోతుల్లో తవ్వకాలు జరపడం, ప్రమాదకరంగా ప్రధాన రహదారిని ఆనుకునే రాత్రీపగలు తెల్లసుద్దను పొక్లెయిన్‌తో వెలికితీయడం జిల్లాలో సర్వ సాధారణంగా మారింది. తనిఖీల ఊసే లేకపోవడం, వే-బ్రిడ్జి తొలగించడంతో గనుల యజమానుల అక్రమాలు ఆకాశమే హద్దుగా సాగుతున్నాయి. సరకు ఎంత పోతుందో, ఎంత మేర తవ్వుతున్నారో అనే లెక్కలు సంబంధిత శాఖ అధికారుల వద్ద లేకుండా పోయాయి.జిల్లాలో కంకర క్వారీలు, క్రషర్లు, తెల్లసుద్ద క్వారీలు మొత్తం 20 వరకు ఉన్నాయి. ఇందులో కాగజ్‌నగర్ క్రాస్ రోడ్ సమీపంలో 8 తెల్లసుద్ద క్వారీలు, 78 హెక్టార్లలో అంటే 192 ఎకరాల్లో విస్తరించి ఉన్నాయి. 20 సంవత్సరాల నుంచి అవి కొనసాగుతుండగా, నలుగురు వ్యక్తుల క్వారీల గడువు ముగిసింది. మరో నాలుగు మాత్రమే నడుస్తున్నాయి. తెల్లసుద్దను తవ్వాక వేబ్రిడ్జి వద్ద తూకం వేస్తే, సరకు బరువుకు సంబంధించిన సీనరేజి బిల్లు గనుల శాఖకు చెల్లించాలి. నాలుగు వరుసల జాతీయ రహదారి విస్తరణలో భాగంగా సంవత్సరం క్రితమే వేబ్రిడ్జిని తీసేశారు. ప్రస్తుతం గుత్తేదారే ఎక్కడో తూకం వేసి, అదే బిల్లును గనులశాఖకు చూపుతూ తోచినంత ముట్టజెప్తున్నారు. సిరామిక్స్ పైపుల తయారీకి వినియోగించే తెల్లసుద్దను మంచిర్యాల, హైదరాబాద్, మహారాష్ట్రకు తరలిస్తున్నారు. టన్ను తెల్లసుద్దకు గుత్తేదారు రూ.40 చొప్పున సీనరేజి చెల్లించాల్సి ఉంటుంది. 192 ఎకరాల్లో సాగుతున్న ఈ తవ్వకాలకు అడ్డూఅదుపు లేకుండా పోతుంది. ప్రస్తుతం రాంపూర్ సమీపంలో ఎలాంటి అనుమతులు లేకుండానే తెల్లసుద్ద తవ్వకాలు జరుగుతున్నాయి. రెండు, మూడు మీటర్ల లోతు మేర మాత్రమే తవ్వకాలు



జరిపాల్సి ఉండగా, 50 నుంచి 60 మీటర్ల లోతులో తవ్వుతున్నారు. ఈ ప్రాంతమంతా పెద్దపెద్ద గుంతలమయంగా మారింది. క్వారీలకు హద్దులు లేకపోవడంతో ఎక్కడ పడితే అక్కడ తవ్వకాలు చేపడుతూ, నిర్ణీత విస్తీర్ణానికి మించి ఖనిజ సంపద లూటీ చేస్తున్నారు. పరిమితికి మించి లోడ్‌తో, ఎలాంటి అనుమతులు లేకుండా వెళ్తున్న తెల్లసుద్ద లారీలను రవాణాశాఖ అధికారులు, పోలీసులు పట్టుకున్న ఘటన జిల్లాలో ఒక్కటీ లేదు. రెండేళ్ల క్రితం అటవీశాఖ అధికారులు తెల్లసుద్దను తరలిస్తున్న మూడు లారీలను పట్టుకుని సీజ్ చేశారు. అనంతరం అధికారులెవరూ వీటిపై దృష్టి సారించకపోడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇన్నాళ్లు రహదారికి కొద్ది దూరంలో తవ్వకాలు జరిపిన గుత్తేదారులు ప్రస్తుతం పూర్తిగా రోడ్డును ఆనుకునే భారీ తవ్వకాలు చేపడుతున్నారు. ఈ విషయంలో ఆర్అండ్‌బీ అధికారులు సైతం పట్టనట్లుగానే ఉంటున్నారు. అంతర్రాష్ట్ర రహదారిపై, నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో ఇలాంటి తవ్వకాలను అడ్డుకోవాల్సిన గనులశాఖ అధికారులు అటువైపు వెళ్లడమే మానేశారు. క్వారీల ఉన్నచోట వాహనం ఏ మాత్రం అదుపు తప్పినా భారీ గోతుల్లోకి వెళ్లి పెనుప్రమాదం సంబంధించే అవకాశం ఉంది. పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమైన ఈ ప్రభుత్వ భూమిలో గిరిజనులను ముందుంచి బడా బాబులు, నేతలు ఖనిజ సంపదను కొల్లగొడుతున్నారు.

# చరవాణి నిషేధం.. అమలులో నామమాత్రం



కొడిమ్యాల:మానవ జీవితంలో చరవాణి ఒక భాగమైంది. ఉపాధ్యాయులు చరవాణి ఉపయోగించడం వలన పాఠశాల సమయం, విద్యా బోధనలో నాణ్యత, ఏకాగ్రత లోపిస్తుంది. దీన్ని అరికట్టడానికి ప్రభుత్వం, విద్యాశాఖ ద్వారా తరగతి గదుల్లో చరవాణిని నిషేధిస్తూ గతంలోనే జీవో జారీ చేసింది. కానీ దాని అమలులో అధికారుల అలసత్వంతో ఇప్పటికీ అనేక పాఠశాలల్లో ఉపాధ్యాయులు విచ్చలవిడిగా చరవాణులను వినియోగిస్తున్నారు. దీంతో విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారు. ఉన్నత పాఠశాల విద్యార్థులపై ఎక్కువగా ప్రభావం చూపుతుంది. త్వరలో పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో పాఠశాల అవసరాలకు కాకుండా వ్యక్తిగత విషయాలకు చరవాణులను ఉపయోగించకుండా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. పాఠశాల తరగతి గదుల్లోకి చరవాణి తీసుకెళ్లడాన్ని నిషేధిస్తూ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ద్వారా గతంలో ఉత్తర్వులు జారీ అయ్యాయి. జీవో ప్రకారం ప్రతి ఉపాధ్యాయులు తమ వెంట తీసుకొచ్చే చరవాణులను పాఠశాల సమయంలో ప్రధానోపాధ్యాయుని వద్ద ఉంచాలని, తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో తీసుకుని వెళ్లాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పాఠశాల విరామ సమయంలో, అత్యవసర సమయంలో ప్రధానోపాధ్యాయుని అనుమతి మేరకు చరవాణి ఉపయోగించడానికి మాత్రమే అవకాశం కల్పించినట్లు అధికారులు పేర్కొంటున్నారు. తరగతి గదుల్లోకి చరవాణి తీసుకెళ్లడాన్ని నిషేధించిన అధికారులు దాని అమలు తీరుపై పూర్తిస్థాయిలో దృష్టి సారించలేకపోతున్నారు. ఫలితంగా పాఠశాలల్లో చరవాణి వినియోగానికి అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు చరవాణి ఉపయోగించడం వల్ల పాఠశాల సమయం వృథా అవుతుంది. విద్యాబోధనకు ఆటంకం కలగడమే కాకుండా విలువైన సమయాన్ని విద్యార్థులు నష్టపోవాల్సి వస్తుంది. బోధన విషయంపై ఏకాగ్రత కోల్పోతున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులను అనుకరిస్తూ ఇంటి వద్ద చరవాణులను ఉపయోగిస్తున్నారు. పూర్తిస్థాయిలో చదువును పక్కనబెట్టి గంటల తరబడి సెల్‌ఫోన్లకే పరిమితమవుతున్నారు. తద్వారా క్రమశిక్షణ దూరమై, క్రమేపి చదువుల్లో వెనకబడిపోతున్నారు. మరోవైపు కొందరు ఉపాధ్యాయులు తమ సొంత వ్యాపారాల కోసం పాఠశాల సమయాన్ని వృథా చేస్తున్నారనే ఆరోపణలు సైతం వెల్లువెత్తుతున్నాయి. పాఠశాల సమయంలో పాఠశాలకు సంబంధించిన రికార్డులు, రిపోర్టులు వంటి అంశాలు, పాఠ్యాంశాలకు సంబంధించిన విషయాల్లో మాత్రమే ఉపాధ్యాయులు తమ చరవాణులను ఉపయోగించాల్సి ఉంటుంది. అనవసరంగా చరవాణి ఉపయోగిస్తూ పాఠశాల సమయాన్ని వృథా చేయకూడదు. ప్రభుత్వ ఆదేశాలను పాటించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులందరిపై ఉంది. ప్రతి ఉపాధ్యాయుడు తమకు తాముగా నైతికత పాటించి విద్యార్థులకు న్యాయం చేయాలి. పాఠశాల సమయంలో చరవాణులను వినియోగించకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఇదివరకే అన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశారు. ఎప్పటికప్పుడు పాఠశాలలను సందర్శిస్తూ, ఉపాధ్యాయుల సమావేశాలలో సైతం చరవాణిని పాఠశాల సమయంలో అవసరం లేని విషయాల్లో వినియోగించకుండా చర్యలు తీసుకుంటున్నాం

# జీవ వ్యర్థాల నిర్వహణపై నిర్లక్ష్యం

సిరిసిల్ల:పల్లెలు, పట్టణాల్లోని ఆసుపత్రుల నుంచి వచ్చే బయో, మెడికల్ వ్యర్థాల నిర్వహణలో నిబంధనలు పాటించడం లేదు. వీటిని సక్రమంగా నిర్వీర్యం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం ప్రజారోగ్యం, పర్యావరణానికి ముప్పుగా పరిణమిస్తోంది. చాలా మంది ఆర్ఎంపీ, పీఎంపీలు, మందుల దుకాణదారులు కాలం చెల్లిన మందులు, సిరప్‌లను మురుగు కాల్వల్లో పడేస్తున్నారు. వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించే ప్రక్రియ గాడి తప్పి అనర్థాలకు దారితీస్తోంది. స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్‌లో దేశంలో ఉమ్మడి జిల్లా ముందు వరుసలో ఉంది. అయితే బయో, మెడికల్ వ్యర్థాల నిర్వహణలో వెనకబడింది. పంచాయతీలు, పురపాలికలు ఆసుపత్రుల వ్యర్థాల సేకరణపై దృష్టి పెట్టకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై సిరిసిల్ల పురపాలికలో ఇటీవల ఆర్ఎంపీ, పీఎంపీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. బయో, మెడికల్ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వీర్యం చేయాలి. వీటి నిర్వహణకు కరీంనగర్‌లో ఒకే ఇన్సులరేషన్ ఏజెన్సీ ఉంది. ఉమ్మడి జిల్లాలోని ఆసుపత్రులన్నింటి నుంచి వ్యర్థాలను వీరే సేకరిస్తారు. ఆసుపత్రుల నుంచి వెలువడే వ్యర్థాలను బట్టి నెలకు కొంత మొత్తం చెల్లించి ఈ ఏజెన్సీకి అప్పగిస్తారు. దీనికోసం ఆసుపత్రుల్లో నీలం, ఎరుపు, పసుపు రంగుల్లో మూడు రకాల డబ్బాలను ఏర్పాటు చేస్తారు. రోగుల శస్త్రచికిత్సల్లో తొలగించిన టిష్యూ (శరీర భాగాలు), ఫ్లూయిడ్స్, కత్తులు, రక్తపు మరకల దూది, వస్త్రాలు, సూదులు ఇలా వేర్వేరుగా ఉంచుతారు. వీటిని ఆసుపత్రిలో ప్రత్యేక ప్రదేశంలో ఉంచుతారు. ఏజెన్సీ క్రమం తప్పకుండా వీటిని తీసుకెళ్తుంది. వీటిని శాస్త్రీయ పద్ధతిలో నియమిత ఉష్ణోగ్రత వద్ద యంత్రంలో వేసి దహనం చేస్తారు. ఒకప్పుడు గాజు సిరంజీలు సూదులు వినియోగించేవారు. వీటిని సరిగా శుభ్రపరచక వ్యాధుల వ్యాప్తికి కారణమవుతున్నాయని డబ్ల్యూహెచ్‌వో (ప్రపంచ ఆరోగ్య సంస్థ) నిషేధించింది. ఒకసారి వాడి పడేసే (సింగిల్ యూజ్) సిరంజీలు, సూదులు వాడుతున్నారు. ప్రమాదాల్లో రక్తస్రావం జరిగినపుడు కట్టుకట్టడం వాటికి ఉపయోగించిన దూదిని అక్కడే పడేస్తుంటారు. వీటితోపాటు ఇతర మెడికల్ వ్యర్థాలను చెత్తలో కలిపి పంచాయతీ చెత్త సేకరణకు ఇస్తుంటారు. వీటిని తరలించడం, వేరు చేయడంలో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా సిబ్బంది వ్యాధుల బారినపడే ప్రమాదం ఉంది. చాలా గ్రామాల్లో వైద్యులు వీటిని చెత్తకుప్పలు, మురుగు కాల్వల్లో పడేస్తున్నారు. ఆసుపత్రుల్లో చికిత్స సమయంలో రోగుల నుంచి వెలువడే ఫ్లూయిడ్స్‌ను సీవరేజీ ట్రీట్‌మెంట్ చేయకుండానే డ్రైనేజీలోకి వదులుతున్నారు. డంపింగ్ యార్డులో పడేసిన యాంటీబయాటిక్స్



మందులు కుళ్లిపోవడం వల్ల వాటి నుంచి కొత్తరకం బ్యాక్టీరియాలు పుట్టుకొస్తున్నాయి. వాయు, జల కాలుష్యంతో మూత్రపిండాలు, కాలేయ సమస్యలు, హైపటైటిస్ వంటి వ్యాధులు వ్యాపిస్తున్నాయి.

# రూ.5 లక్షల విలువైన హల్దీరామ్ ప్యాకెట్ల చోరీ

ఆదిలాబాద్ : నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం శ్రీరాంపూర్ జాతీయ రహదారి 44పై కొందరు దొంగలు హల్‌చల్ చేశారు. ఓ కంటెయినర్ నుంచి రూ.5 లక్షల విలువైన హల్దీరామ్ తినుబండారాల ప్యాకెట్లను చోరీ చేశారు. పోలీసులు, వాహన చోదకుడు తెలిపిన వివరాల ప్రకారం.. నాగ్‌పూర్ నుంచి హైదరాబాద్‌కు హల్దీరామ్, మూంగ్‌దాల్ ప్యాకెట్ల లోడ్‌తో వెళ్తున్న కంటైయినర్‌ను కారు, మరో వాహనంలో వచ్చిన ఏడుగురు దొంగలు ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ వద్ద రాత్రి ఒంటి గంట సమయంలో ఆపారు. అందులో నుంచి దిగిన ఏడుగురిలో కొందరు డ్రైవర్ ప్రఫుల్ ఆనంద్ దబేకర్ వద్దకు వచ్చి తుపాకీతో బెదిరించి సీట్లో నుంచి పక్కకు తప్పించారు. కత్తులు, చేతులతో డ్రైవర్‌ను గాయపరిచారు. కంటెయినర్‌లోని రూ.5 లక్షల




విలువైన సరకును దొంగలు తాము తీసుకొచ్చిన మరో వాహనంలో(కారు కాకుండా) లోడ్ చేసుకున్నారు. అనంతరం దొంగల్లో ఒకరు ఆ కంటెయినర్‌ను నడిపారు. దొంగలు వచ్చిన కారులో డ్రైవర్‌ను ఎక్కించుకున్నారు. దొంగల వాహనాలు, కంటైయినర్‌ను 80 కి.మీ దూరం నడుపుకుంటూ శ్రీరాంపూర్ వరకు వచ్చారు. అక్కడి జాతీయ రహదారి సర్వీస్ రోడ్డుపై తెల్లవారుజామున అయిదు గంటల ప్రాంతంలో కంటెయినర్, డ్రైవర్‌ను వదిలిపెట్టి వెళ్లారు. గమనించిన స్థానికులు వెంటనే 100కు డయల్ చేశారు. దీంతో బాల్కొండ ఎస్సై గోపి ఆ స్థలానికి వెళ్లారు. దొంగలు అంతా యువకులేనని డ్రైవర్ పోలీసులకు తెలిపారు. గాయపడ్డ అతన్ని చికిత్స నిమిత్తం ఆర్మూర్ దవాఖానాకు తరలించారు. కంటైయినర్ ఇచ్చోడ వద్ద చోరీకి గురికావడం, బాల్కొండ వద్ద వదిలి వెళ్లడంతో ఇచ్చోడ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. బాల్కొండ పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ కింద కేసు నమోదు చేసి ఇచ్చోడ పోలీస్‌స్టేషన్‌కు పంపారు. కంటైయినర్‌ను ఇచ్చోడ పోలీసులకు అప్పగించారు. క్లూస్‌టీమ్ వారు వచ్చి వేలిముద్రలు సేకరించారు. పోలీసులు బృందాలుగా ఏర్పడి దొంగల కోసం గాలిస్తున్నారు.

# రెండు పడక గదుల ఇళ్లు ఇవ్వాలని ఆందోళన



కరీంనగర్ :అర్హులైన పేదలకు రెండు పడక గదుల ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ఐఏఎస్ మాజీ అధికారి ఆకునూరి మురళి లబ్ధిదారులతో కలిసి ఆందోళన చేపట్టారు. లబ్ధిదారుల ఎంపికలో శాసనసభ్యులు, కార్పొరేటర్లు డబ్బుల కోసం లబ్ధిదారులను పీక్కుతింటున్నారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఇళ్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు



కోదాడ : ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మునగాల మండలంలోని విజయరాఘవాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సోమపంగు లక్ష్మయ్య, కొత్తపల్లి ఎల్లమ్మ, బీఎస్పీ గ్రామ కన్వీనర్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, 20కుటుంబాలు కోదాడలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సంక్షేమ పథకాలను ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సుంకర అజయ్‌కుమార్, మునగాల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, సోమపంగు సైదులు

# ధాన్యం కమీషన్లతో ఆర్థిక అభ్యున్నతి

సిరిసిల్ల: ధాన్యం కొనుగోళ్లలో ముందుంటున్న మహిళా సంఘాలు.. వచ్చిన లాభాలతో ఆస్తులను కూడబెట్టుకుంటున్నారు.. మార్కెట్ యార్డులకు ప్రత్యామ్నాయంగా మారిన కొనుగోళ్లతో వచ్చిన కమీషన్‌ను సభ్యుల ఆర్థిక అభ్యున్నతికి వాడుకుంటూనే గ్రామాల్లో స్థిరాస్తులను కూడబెడుతూ ఇతర సమాఖ్యలకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.ఉమ్మడి జిల్లా వరి సాగులో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుస్తోంది. ప్రతి సీజన్‌లో లక్షల హెక్టార్ల సాగు విస్తీర్ణంతో ఏటా వానాకాలం, యాసంగి కలిపి లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తోంది. ఈ దిగుబడినంతా మార్కెట్ కమిటీలు, పౌరసరఫరాల శాఖలు కొనుగోలు చేయలేని పరిస్థితి. అప్పుడు వీరికి ప్రత్యామ్నాయంగా 2006 నుంచి ఐకేపీ (ఇందిరా క్రాంతి పథం) ద్వారా మహిళలు రంగంలోకి దిగారు. గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. నేటికీ కొనుగోళ్లు నిరాటంకంగా కొనసాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయడం.. నాణ్యత, తూకాల్లో మోసం లేకపోవడం.. అమ్మిన ధాన్యానికి చెల్లించాల్సిన మొత్తాన్ని చెప్పిన సమయానికి చేతికందడం వీరి ప్రత్యేకత. ఇటీవల వానాకాలం 14 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. ఉమ్మడి జిల్లాలో గత రెండేళ్లలో నాలుగు సీజన్లలో ధాన్యం కొనుగోళ్లతో రూ.33.41 కోట్ల కమీషన్ మహిళా సంఘాలకు అందింది. 2006లో క్వింటాలు ధాన్యం కొనుగోలుపై రూ.12 కమీషన్ ఉండేది. ప్రస్తుతం కామన్ రకానికి రూ.31.25 'ఏ' గ్రేడుకు రూ.32 చెల్లిస్తున్నారు. ఇలా వచ్చిన సొమ్మును గ్రామైక్య సంఘాల్లో జమ చేసి అవసరమైన సభ్యులకు తక్కువ వడ్డీకి ఇస్తున్నారు. మరికొన్ని సంఘాలవారు స్థిరాస్తులను కొనుగోలు చేస్తున్నారు. పక్కా భవనాలు నిర్మించి అద్దెలకిస్తూ సంఘాలను బలోపేతం చేస్తున్నారు. కరీంనగర్‌లోని జీవనజ్యోతి సమాఖ్యకు ధాన్యం, మక్కల కొనుగోలు ద్వారా రూ.1.50 కోట్ల కమీషన్ వచ్చింది. వీరికి ప్రభుత్వం స్థలం కేటాయించడంతో నాబార్డు ఆర్థిక సాయంతో గోదాంను నిర్మించారు. దానిని ప్రస్తుతం పౌర సరఫరాలశాఖకు అద్దెకిస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగిలోని మహిళా సమాఖ్యకు కేటాయించిన స్థలంలో కమీషను సొమ్ము రూ.19.50 లక్షలతో భవనాన్ని నిర్మించారు.



# భగీరథలో తగ్గుతున్న నీటి సరఫరా

కొల్లాపూర్: రోజురోజుకు నీటి సరఫరా తగ్గుతుండటంతో ఆందోళన నెలకొంది. మార్చి నుంచి ఏప్రిల్, మే, జూన్, జులై నెలలు కీలకంగా ఉన్నాయి. ఈ కాలానికి 5 టీఎంసీల నీళ్లు కావాల్సి ఉంది. నేటికి కూడా సంబంధిత అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టలేదు. భగీరథ పథకానికి ప్రధానమైన కృష్ణానదిలో శ్రీశైలం తిరుగుజలాలు వేగంగా తగ్గిపోతున్నాయి. వేసవిలో మాత్రం తాగునీటికి కటకట తప్పదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొల్లాపూర్ మండలం ఎల్లూరులో మిషన్ భగీరథ పథకం ద్వారా 6 జిల్లాలు (మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల, వికారాబాద్) పరిధిలోని 19 పురపాలికలు, 4 వేల గ్రామాలకు పైగా ప్రజలకు తాగునీటి సరఫరా చేయాలి. ఎంజీకేఎల్ఐలోని ఎల్లూరు లిఫ్ట్ ద్వారా భగీరథకు నీటిని అందిస్తున్నారు. ప్రస్తుతం ఎల్లూరు రేగుమాన్‌గడ్డ తీరంలో శ్రీశైలం తిరుగుజలాలు 10వ తేదీ శుక్రవారం నాటికి 830 అడు గుల మేర నిల్వ జలాలున్నాయి. 800 నుంచి 820 అడుగుల వరకు నీటి నిల్వ ఉంటేనే ఎత్తిపోసుకోవడానికి అవకాశం ఉంటుంది. ప్రస్తుతం 30 అడుగుల మేర తిరుగుజలాలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లోనూ ఇప్పటికీ మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల (ఎంజీకేఎల్ఐ) నుంచి పొలాలకు సాగునీరందిస్తున్నారు. భగీరథకు నీటిని సరఫరా చేసే ఎల్లూరు జలాశయం సామర్థ్యం కేవలం 0.35 టీఎంసీలే. గ్రామాల్లో ప్రతి మనిషికి 100 లీటర్లు, పురపాలికలో 135 లీటర్ల ప్రకారం ప్రతిరోజు ఇంటింటికి తాగునీరు అందించాల్సి ఉంది. ఎల్లూరు భగీరథ ద్వారా రోజు 637 లక్షల లీటర్ల నీటి సరఫరా కావాల్సి ఉన్నా.. 560 లక్షల లీటర్ల జలాలు సరఫరా అవుతున్నాయి. ఒక్క కొల్లాపూర్ నియోజకవర్గంలోని 7 మండలాలు, పురపాలికకు 31 లక్షల లీటర్ల తాగునీటిని శుద్ధి చేసి సరఫరా చేయాల్సి ఉంది. కానీ శుక్రవారం నుంచి 25 లక్షల లీటర్ల నీటి సరఫరా మాత్రమే అవుతుండటం గమనార్హం. దీనికి కారణం ప్రధానంగా లీకేజీలు, అసంపూర్తి పనుల వలన నీటి వృథా కొనసాగుతోంది. 34 టీఎంసీల నీటి ఎత్తిపోత.. : ఎంజీకేఎల్ఐలోని ఎల్లూరు లిఫ్ట్ నుంచి మంగళవారం వరకు 34 టీఎంసీల నీటిని పంపులతో ఎల్లూరు జలాశయంలోకి ఎత్తిపోసినట్లు నీటిపారుదలశాఖ కొల్లాపూర్ డీఈ లోకిలాల్ చెప్పారు. 40 టీఎంసీల నీటి ఎత్తిపోతల లక్ష్యంగా ఉందన్నారు. ప్రస్తుతం 1, 2, 4 పంపులతో నీళ్ల ఎత్తిపోతల కొనసాగుతోంద%రి%న్నారు. 3వ పంపు మోటారుకు మరమ్మతులు జరుగుతున్నాయన్నారు. సాంకేతిక కారణాలతో 5వ మోటారు పని చేయడం లేదన్నారు. ఎల్లూరు



రేగుమాన్‌గడ్డ తీరంలో శ్రీశైలం తిరుగుజలాల నీటినిల్వ తగ్గిపోతోందని అయినా సాగు, తాగునీటికి నీటిసరఫరా చేస్తున్నామని డీఈ పేర్కొన్నారు. వేసవిలో తాగునీటి అవసరాల దృష్ట్యా సాగు నీటికి నీటి సరఫరా నిలిపివేతకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. వేసవిలో ప్రజలు నీటిని పొదుపుగా వాడుకొని సహకరించాలని డీఈ కోరారు. ఈ నెలలోనే ఎండలు మండిపోతున్నాయి. తాగునీటి అవసరాలు కూడా పెరిగాయి. ఈ పరిస్థితుల్లో కొల్లాపూర్ పురపాలికకు 4 లక్షల లీటర్ల నీటి సరఫరా రోజు చేయాల్సి ఉండగా 2.50 లక్షల నీటిసరఫరా మాత్రమే జరుగుతోంది. దీనివలన విలీన గ్రామాలు, శివారు గ్రామాల్లో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. ఇక మిగతా 6 జిల్లాల పరిధిలోని పురపాలిక, గ్రామాల ప్రజలకు 637 లక్షల లీటర్ల నీటి సరఫరాకు గాను 5.80 లక్షల నీటి సరఫరా జరుగుతోంది. ఏడాది పాటు 365 రోజులకు భగీరథకు 7.76 టీఎంసీల నీటి కేటాయింపు ఉంది. నిత్యం 0.56 నుంచి 0.60 టీఎంసీల వరకు నీళ్లను వాడుకుంటున్నారు. ఇప్పటికే 75 శాతం వరకు టీఎంసీల నీళ్లను భగీరథకు వాడుకున్నారు. ఈ వేసవిలో మాత్రం 5 టీఎంసీల నీళ్లు భగీరథకు కావాల్సి ఉంది. ఇప్పటి నుంచే తాగునీటి సరఫరాపై, ప్రత్యామ్నాయ చర్యలపై దృష్టి పెట్టకపోతే మే నుంచి తాగునీటి సమస్య తీవ్రం కావొచ్చని నిపుణులు, ప్రజలు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రామాల్లో చేతిపంపు బోర్లు, తాగునీటి పథకాలను వినియోగంలోకి తెచ్చేలా చర్యలు చేపట్టాలంటూ ప్రజలు కోరుతున్నారు.

# నోరూరే ఆహారం.. ఉపాధికి మార్గం



పాలమూరు:జిల్లాలో కొందరు మహిళలు ఆహార ఉత్పత్తి యూనిట్ల నిర్వహణలో సత్తా చాటుతున్నారు. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ, పీఎం ఆత్మనిర్భర్ పథకాల కింద రుణాలు పొందుతూ నిర్వహిస్తున్న యూనిట్లను మరింతగా విస్తృతపరిచే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన కింద ఇస్తున్న స్వల్ప వడ్డీ రుణాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. తమిళనాడుకు చెందిన భువనేశ్వరి కుటుంబం మహబూబ్‌నగర్‌లో స్థిరపడింది. తండ్రి ద్వారా తీపి చెకోడీల తయారీ నేర్చుకున్నారు. దశాబ్ద కాలంగా చెకోడీల తయారీ యూనిట్ నడుపుతున్నారు. గణేశ్‌నగర్‌లోని స్వర్ణశక్తి మహిళా సంఘంలో సభ్యురాలిగా చేరి స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ రుణాలు తీసుకుని యూనిట్‌ను అభివృద్ధి చేశారు. తీపి చెకోడీలను ప్యాకెట్లుగా చేసి ‘ఓం శాంతి ఫుడ్స్’ పేరుతో హొటళ్లు, బేకరీలు, కిరాణా దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. ఖర్చులు పోగా నెలకు రూ.30వేలకు పైగా ఆర్జిస్తున్నారు. దీన్‌దయాళ్ అంత్యోదయ యోజనకు తన యూనిట్‌ను ఎంపిక చేయడం ఆనందంగా ఉందని భువనేశ్వరి చెబుతున్నారు. తీపి పదార్థాల తయారీతో జడ్చర్లలో గుర్తింపు తెచ్చుకున్న పి.సుధ రాజరాజేశ్వరి మహిళా సంఘంలో సభ్యురాలు. బాదేపల్లి ఆర్టీసీ బస్టాండు ప్రాంతంలోని తన నివాసంలో దశాబ్దకాలంగా యూనిట్ నిర్వహిస్తూ చక్కెర, బెల్లం భక్ష్యాలు, బూందీ లడ్డూ, అరిసెలు ఇలా 10 రకాల తీపి వంటలు తయారు చేస్తున్నారు. ఆర్డర్లను బట్టి నిత్యం వివిధ రకాల ఆహార పదార్థాలు తయారు చేసి సరఫరా చేస్తున్నారు. ఖర్చులు పోను నెలకు రూ. 30వేలకు పైగా ఆదాయం వస్తోందని ఆమె చెబుతున్నారు. అధికారులు తన యూనిట్‌ను గుర్తించి దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన కింద రూ. 40వేలు మంజూరు చేశారని, మరింతగా విస్తరించేందుకు సద్వినియోగం చేసుకుంటానని సుధ చెబుతున్నారు.

# కట్ట తెగుతున్నా.. గోడు పట్టదేమీ?

మహబూబ్‌నగర్ : పలుచోట్ల తెగుతున్నాయి. పంటలు నీట మునిగి, ఇసుకమేటలతో రైతులకు తీవ్రనష్టం వాటిల్లుతోంది. పరిహారం చెల్లించేందుకు అధికారులు ముందుకు రాకపోగా కాలువలు తెగిన చోట మరమ్మతులు చేయడం లేదు. రోజుల తరబడి మరమ్మతులు చేయక పోవడంతో పంటకు నీరందక రైతులు ఆందోళన చెందుతున్నారు. నేటికీ అందని పరిహారం : డీ–8 కాలువ వద్ద మేజర్–2కోసం తూము నిర్మించాల్సి ఉండగా కేవలం రెండు సిమెంటు పైపులను అమర్చారు. ఒక పైపు నుంచి మాత్రమే నీటిని వదులుతున్నారు. సోమవారం గుర్తు తెలియని వ్యక్తులు రెండో పైపును తెరిచి నీటిని వదిలారని, అందువల్లే కాలువకు నీరు ఎక్కువై కట్టలపైకి పారి బ్యాంకింగ్‌వద్ద తెగి పోయిందని రైతులు చెబుతున్నారు. అప్పటి గుత్తేదారు మధుకాన్ కంపెనీ ఈ కాలువను తవ్వింది. మొత్తం 110 ఎకరాల ఆయకట్టు ఉన్న ఈ కాలువకు భూములు ఇచ్చిన రైతులకు పరిహారం చెల్లించలేదు. ఇప్పుడు తెగినచోట మరమ్మతులు ఎవరు చేయాలనే ప్రశ్న తలెత్తింది. ముందున్న వరిపైర్లకు సాగునీరు ఎలా అంటూ అక్కడి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ప్రభుత్వం మరమ్మతులు చేయాలని రైతులు కోరుతున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా తూడుకుర్తి సమీపంలో ప్రారంభమవుతున్న కేఎల్ఐ డీ–8 ప్రధాన కాలువకు అనుబంధంగా మేజర్, మైనర్ కాలువలు తవ్వారు. డీ–8 కాలువ కట్టలు చాలాచోట్ల బలహీనంగా ఉన్నాయి. ఎక్కువ మొత్తంలో నీటిని విడుదల చేస్తే.. కట్టలపై నుంచి పారుతుంది. చాలాసార్లు కట్టలపై నుంచి నీరు పారడంతో గోపాల్‌పేట, ఏదుట్ల, చాకల్‌పల్లి శివారుల్లో



కాలువలు తెగి పోయాయి. కొందరు రైతుల పంటలకు నష్టం వాటిల్లడంతో వారు కట్టల మరమ్మతులను అడ్డుకున్న రోజులున్నాయి. మొత్తం 34 కి.మీ. పొడవు ఉన్న డీ–8 కాలువకు చివరి వరకు నీరు పారడం లేదని అక్కడి రైతులు తూడుకుర్తి శివారులోని తూము షట్టరును ఎత్తి వేస్తుండటంతో నీరు కట్టలపై నుంచి పారుతోంది. ఇతర రైతులు గమనించి అధికారులకు ఫోన్లుచేసి నీటి ప్రవాహాన్ని తగ్గిస్తున్నారు. బ్యాంకింగుల వద్దనే ఎక్కువగా కాలువలు తెగిపోతున్నాయి. కట్టలను పటిష్టంగా నిర్మించకపోవడమూ ఓ కారణమని రైతులు చెబుతున్నారు. ఇటీవల కోడేరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన రైతులు చెరువులను నింపుకోవడానికి డీ–8 కాలువను తెంచారు. ముందు ప్రాంతానికి నీరపారక అక్కడి రైతులు ఆందోళన చెందారు. అధికారుల సూచనలతో ఐదారు రోజుల తర్వాత కట్టను బాగు చేశారు. రైతులతో మాట్లాడి చర్యలు తీసుకుంటాం : అప్పట్లో కాలువను తవ్విన గుత్తేదారు చేతులెత్తేశారు. వారు ఎటువంటి పనులు చేయడం లేదు

# మందకొడిగా ఈ-కేవైసీ ప్రక్రియ

నారాయణపేట: తెల్ల రేషన్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ రూ.5 లక్షల వరకు కార్పొరేటు స్థాయిలో వైద్య సేవలు అందించాలని కేంద్ర ప్రభుత్వం ‘ఆయుష్మాన్ భారత్’ పథకానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ కింద రూ.2 లక్షల వరకు వైద్య సేవలు పొందేవారు. ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ విలీనంతో అదనంగా రూ.3 లక్షల వరకు లాభం చేకూరనుంది. ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్ పథకానికి అర్హులు కావాలని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కొత్త రేషన్ కార్డు నంబరుతో ఆయుష్మాన్ భారత్‌కు అనుసంధానం చేస్తున్నారు. లబ్ధిదారుల రేషన్‌కార్డు, ఆధార్ కార్డుకు అనుసంధానం ఉన్న ఫోన్ నంబరు ద్వారా చేయనున్నారు. అనుసంధానం చేసుకునేందుకు ఈ నెల 31 వరకు గడువు ఉంది.

నమోదు చేసుకున్న వారికి ఏప్రిల్‌లో కార్డులు అందించనున్నారు. పుట్టిన శిశువుల నుంచి వృద్ధుల వరకు ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ



కార్డుతో రూ.5 లక్షల వరకు వైద్య సేవలు పొందవచ్చు. వైద్య సేవలను రాష్ట్రంలోనే కాకుండా దేశంలో ఎక్కడైనా కార్పొరేటు వైద్యం పొందే అవకాశం ఉంటుంది. తెల్లరేషన్ కార్డులో ఎంతమంది సభ్యులుంటే అంతమందికి కార్డులను అందించనున్నారు.

# ఇసుక వ్యాపారంలో కొత్త మోసం

వరంగల్ : గోదావరి ఇసుక మాటున వ్యాపార దందా జోరుగా సాగుతోంది. నగరాల్లో ఇళ్లు, భవన నిర్మాణాలు పెద్ద ఎత్తున సాగుతుండడం అక్రమార్కులకు కలిసివస్తోంది. ‘గోదావరి’ పేరుతో స్థానిక వాగుల్లోని ఇసుకను అమ్ముతూ నిర్మాణదారుల నుంచి భారీగా వసూలు చేస్తున్నారు. ట్రాక్టర్‌ను రూ.5–6 వేలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ మర్మం తెలియని సామాన్యులు గోదా వరి ఇసుకనే కొనుగోలు చేస్తున్నామంటూ భ్రమ పడి భారీ ధర వెచ్చించి మోసపోతున్నారు. ఇసుకను అక్రమంగా కుప్పలు పోసి నిల్వ చేయడం చట్ట విరుద్ధం. అక్రమాల నియంత్రణకు ప్రభుత్వం పాలసీని రూపొందించి ఇసుక వ్యాపారాన్ని తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ సంస్థ(టీఎస్ఎండీసీ)కి అప్పగించింది. నిర్మాణాలు చేసుకునేవారు ఆ సంస్థలో రిజిస్ట్రేషన్ అయిన లారీల (వాహనాల) నెంబర్లపై సంస్థ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకోవాలి. ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకుంటే 18 టన్నుల (12 టైర్ల లారీ) ఇసుక రూ.10–11 వేల ధర ఉంటుంది.. సన్నపు రకం ఇసుకకు అదనంగా మరో రూ.వెయ్యి ఎక్కువ ధర పలుకుతోంది. రవాణా ఛార్జీలు వినియోగదారుడు భరించాలి. ఈ పద్ధతిన మాత్రమే గోదావరి ఇసుక అమ్మకాలు సాగాలి.. అక్రమ వ్యాపారులు.. టీఎస్ఎండీసీలో రిజిస్టర్ అయిన లారీల యజమానులు, డ్రైవర్లతో కుమ్మక్కై తప్పుడు పత్రాలతో ఇసుకను తెప్పించుకుంటున్నారు. టన్నుల కొద్దీ ఇసుకను వారి ఇళ్ల వద్ద లేదంటే వారికి అనువైన స్థలాల్లో నిల్వ చేస్తున్నారు. నిర్మాణ పనులు చేసేవారికి డిమాండ్‌ను బట్టి ట్రాక్టర్‌కు రూ.5 నుంచి 6 వేల వరకు విక్రయిస్తున్నారు. ఇలా నర్సంపేటలో 25 ఈ దందా యథేచ్ఛగా



కొనసాగుతోంది. మహబూబాబాద్ జిల్లాలోని పలు ఏజెన్సీ మండలాల్లో గిరిజనేతరులు ఇసుక అమ్మకానికి అనుమతి ఉండదు. గూడూరు లాంటి చోట కూడా గోదావరి ఇసుక పేరుతో అమ్మకాలు సాగుతున్నాయి. ప్రభుత్వ అనుమతి పొందిన ఇసుక క్వారీల నుంచి నిత్యం వేలాది లారీలు వే బిల్లులపై కావాల్సిన వారికి రవాణా చేస్తుంటారు. అధికారులు ఎవరైనా పట్టుకుంటే వే బిల్లుల్లేకుంటే దానిని అక్రమ రవాణాగా భావించి ఇసుకను, వాహనాన్ని సీజ్ చేస్తారు. ఇలా తప్పుడు వే బిల్లులతో ఇసుకను తెచ్చి నర్సంపేటలో అక్రమ వ్యాపారుల వద్ద పట్టుకున్న సంఘటనలున్నాయి. కొందరు వ్యాపారులు గోదావరి ఇసుక మాటున వాగుల్లో, పంట భూముల్లో లభించే నాసి రకం ఇసుకను కలిపి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇదంతా తెలిసినా పలువురు రెవెన్యూ అధికారులు మామూళ్లు తీసుకొని చూడనట్టు వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

# ముంచుకొస్తున్న తాగునీటి ముప్పు



భూపాలపల్లి: నియోజకవర్గంలో శాయంపేట మినహా అన్ని మండలాలకు నిత్యం తాగునీరందిస్తున్న గణపురం మండలం గాంధీనగరం వద్దనున్న మిషన్ భగీరథ పథకానికి నీటి ముప్పు ముంచుకొస్తోంది. గణపురంలోని గణప సముద్రంలో నిర్మించిన ఇంటెక్‌వెల్ వద్ద నీరు రోజురోజుకు అడుగంటుతోంది. దీంతో వచ్చే వేసవిలో నీటి కొరత ఏర్పడే అవకాశాలున్నాయి. రెండేళ్ల క్రితం గణప సముద్రంలో ఇంటెక్‌వెల్‌ను నిర్మించారు. ఇక్కడి నుంచి పైపులైను ద్వారా భగీరథ పథకానికి నీటిని సరఫరా చేస్తారు. ఈ ప్రాజెక్టు గాంధీ నగరంలో ఉంది. అక్కడ నీటిని శుద్ధిచేసి గణపురం, రేగొండ, చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల, భూపాలపల్లిలోని కొన్ని గ్రామాలకు పైపులైన్ల ద్వారా తాగునీరు అందిస్తారు. ఇప్పటిదాకా అంతా సజావుగానే సాగింది. గతేడాది క్రాప్ హాలిడే ఇవ్వడంతో నీటి కొరత ఏర్పడ లేదు. ఈ సారి మాత్రం రైతులు మొత్తం 5 వేల ఎకరాల ఆయకట్టులో వరి పంటలు వేశారు. ఆ మేరకు చెరువు కింద అయిదు కాల్వలకు ఐబీ అధికారులు నీటిని పూర్తి స్థాయిలో విడుదల చేశారు. దీంతో 30 అడుగుల లోతు, నాలుగు మైళ్ల విస్తీర్ణంతో ఉన్న గణప సముద్రంలో ఇప్పటికే ఎనిమిది అడుగుల నీరు తగ్గింది. ఎంత కాదన్నా మరో మూడు నెలల పాటు కాల్వల్లోకి నీటిని విడుదల చేయాల్సిందే. ఈ క్రమంలో ఇటు వేసవికి తోడు అటు పంట పొలాలకు గణప సముద్రంలో నీరు ఇంటేక్ వెల్‌కు అందకుండా పోతాయి. ఇలాంటి పరిస్థితి వస్తుందనే అధికారులు ముందుగానే గణప సముద్రంలోకి గోదావరి జలా లను రప్పించాలని ప్రణాళిక రూపొందించారు. అప్పటి స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి రామప్ప చెరువు నుంచి గోదావరి జలాలను తెప్పించేందుకు గ్రావిటీ కెనాల్ నిర్మాణానికి రూ.18 కోట్లు మంజూరు చేశారు వంగపల్లివాణి చెరువు వద్దకే వచ్చాయి. ఇది విఫలం కావడంతో ప్రస్తుత ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నేరుగా గణప సముద్రంలోకి కాల్వను నిర్మించడానికి కేశవాపురం నుంచి గణప సముద్రం దాకా రూ.20 కోట్లను ఏడాదిన్నర క్రితం మంజూరు చేయించగా ఇంకా ఆ పనులే మొదలు కాలేదు. భగీరథ పథకాన్ని నడిపించడం ఎలా అని కొందరు అధికారులు అంటున్నారు. ప్రత్యామ్నాయ మార్గాలు లేకపోవడంతో చెరువులోకి నీరు వచ్చే అవకాశా ల్లేవు. పంటలు పూర్తయ్యేలోపు ఇంటేక్ వెల్ వద్ద నీరు పూర్తి గా అడుగంటే అవకాశాలున్నాయి. గ్రావిటీ కాల్వ నిర్మించడానికి గుత్తేదా రులు ముందుకు రావడంలేదు. దాన్ని నిర్మిస్తే చెరువులోకి రామప్ప సరస్సు ద్వారా నీరు వదలవచ్చు. మేం కూడా గుత్తేదార్ల కోసం ఎదురుచూస్తున్నాం. ఎవరు ముందుకొచ్చినా వెంటనే పనులు చేపడతాం.

# నీరుగారుతోన్న ప్రభుత్వ లక్ష్యం!

హాలియా గ్రామ, పట్టణాల్లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తాగునీరు అందక ప్రజలు అవస్థలు పడుతున్నారు. మిషన్ భగీరథ, స్థానికంగా ఏర్పాటు చేసిన పథకాల నిర్వహణ లోపాలతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. రానున్న వేసవిలో పురపాలికల్లో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిందేనని ప్రజలు తెలిపారు. మున్సిపాలిటీల్లో 2011 జనాభా, ఆవాసాల లెక్కల ఆధారంగా నిధులు, మౌలిక వసతులు ప్రభుత్వాలు సమకూరుస్తాయి. పురపాలకల్లో చాలా ఆవాసాలకు నల్లా కనెక్షన్లు ఇవ్వలేదు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పురపాలికల్లో 2023 నాటికి గణనీయంగా పెరిగిన ఆవాసాలకు చాలా ప్రాంతాల్లో సరిపడా తాగునీటి వసతులు కల్పించలేదు. దేవరకొండలో రెండు రోజులకు ఒకసారి నీరు సరఫరా అవుతోంది. బుడగ జంగాల కాలనీలో సమస్య అధికంగా ఉంది. నేరేడుచర్ల 14,15 వార్డుల్లో జాతీయ రహదారి విస్తరణ పనులతో నీటి సరఫరా జరగడం లేదు. నల్గొండ, యాదగిరిగుట్ట, సూర్యాపేట, భువనగిరిలో రోజు మార్చి రోజు నీరు సరఫరా చేస్తున్నారు. మిర్యాలగూడలో రెండు రోజులకు ఒకసారి మాత్రమే సరఫరా చేస్తున్నారు.లీకేజీల కారణంగా పట్టణ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. నకిరేకల్ పురపాలికలో 60 శాతం గృహాలకు మిషన్‌భగీరథ నీరు సరఫరా లేకపోవడంతో వీధి కుళాయి వద్ద మిషన్ భగీరథ తాగునీరు పట్టుకుంటున్నారు. చిట్యాల పుర పరిధిలో మిషన్ భగీరథ పనులు పూర్తి కానందున వాటి నిర్వహణ పురపాలికకు అప్పగించలేదు. శివారు ప్రాంతాలైన వెంకటాపురం, శివనేనిగూడెంలకు భగీరథ నీటి సరఫరా లేకపోవడంతో వీధి కుళాయిల



వద్ద ప్రజలు నీటిని పట్టుకుట్టున్నారు. చండూరులో రెండు రోజులకు ఒకసారి, కొన్ని ప్రాంతాల్లో మూడు రోజులకు నీటి సరఫరా చేస్తున్నారు. హాలియాలో మిషన్ భగీరథ నల్లాల నిర్వహణ మున్సిపాలిటీకి అప్పజెప్పకపోవడంతో లీకేజీ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో ప్రైవేటు వెంచర్‌లో నిర్మించిన ట్యాంకుకు కనెక్షన్ ఇచ్చినప్పటికి వెంచర్‌లో మిషన్‌భగీరథ పైపులు వేయకుండా సాధారణ నల్లాలకు కనెక్షన్ ఇవ్వటంతో 2, 12 వార్డులోని సంతోష్‌నగర్, సాయిప్రతాప్‌నగర్ కాలనీలకు నీటి సరఫరా కావడం లేదు. నందికొండలో రోజు విడిచి రోజు నీటి సరఫరా చేస్తున్నారు. నీటి సరఫరా ఎన్నెస్పీ అధికారుల నిర్వహిస్తున్నారు. మున్సిపాలిటీకి అప్పచెప్పలేదు.

# పైసలు ఒడిసె.. పనులు మిగిలె..



మునుగోడు: మునుగోడు నుంచి దుబ్బకాల్వ మీదుగా కొరటికల్ వరకు జరుగుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తికాక ముందే అందుకు కేటాయించిన నిధులు అయిపోయాయి. అదనంగా నిధులు మంజూరైతే తప్ప మిగతా రోడ్డు పనులు జరిగేలా కనిపించడం లేదు. మూడేళ్లుగా సాగుతున్న ఈ రోడ్డు పనులు నేటికీ పూర్తి కాలేదు. ఇప్పుడేమో నిధుల కొరత కారణంగా పనులు అర్ధాంతరంగా నిలిచిపోయింది. దీంతో పూర్తిస్థాయిలో పనులు కాకపోవడంతో వాహనదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మునుగోడు నుంచి దుబ్బకాల్వ మీదుగా కొరటికల్ వరకు 6.3 కిలోమీటర్ల దూరం ఉంటుంది. బీటీ రోడ్డు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అందులో భాగంగా ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన కింద రూ.3.12 కోట్లు మూడేళ్ల కిందట మంజూరయ్యాయి. పనులు దక్కించుకున్న గుత్తేదారులు నిర్దేశించిన ప్రకారం మార్చి 2022లో పూర్తి చేయాల్సి ఉంది. కానీ మందకొడిగా పనులు చేపట్టారు. దీంతో ఇంకా సాగుతూనే వచ్చాయి. చివరకు నిధులు సరిపోక ఆగిపోయాయి. 6.3 కి.మీ. దాకా బీటీ రోడ్డు వేయాల్సి ఉండగా 5.3 కి.మీ. వరకే బీటీ వేసి ఆపేశారు. మిగతా కిలోమీటర్‌కు నిధులు సరిపోకపోవడంతో మధ్యలోనే నిలిపివేశారు. పెండింగ్ పనులతో వేసిన రోడ్డుకు కళ లేకుండా పోతోంది. మునుగోడు ఆరంభంలో సీసీ రోడ్డు వేయాల్సి ఉండగా నిధులు లేమితో అసంపూర్తిగానే నిలిచిపోయింది. దీంతో పాటు దుబ్బకాల్వ–కొరటికల్ గ్రామాల మధ్యన ఉన్న వాగుపై వంతెన ఏర్పాటు చేయాల్సి ఉంది. అలాగే లక్ష్మీదేవిగూడెం దాటగానే ఉన్న కల్వర్టు వద్ద సైతం మినీ వంతెన ఏర్పాటు చేయాల్సి ఉండగా నిధుల మంజూరుకు వేచి చూడాల్సిందే. మంజూరైన నిధులతో 5.3 కిలోమీటర్ల వరకు బీటీ రోడ్డు పూర్తయింది. మిగతా పనులకు రూ.47 లక్షల నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపాం. రెండు నుంచి మూడు నెలల వరకు సమయం పట్టే అవకాశం ఉంది. వంతెన నిర్మాణం కోసం సైతం ప్రతిపాదనలు పంపగా అది తుది దశలో ఉంది. వాటికి నిధులు మంజూరు కాగానే టెండర్లు పిలుస్తాం.